

బాలిక విద్యను ప్రోత్సహించాలి

- మహిళలు ఆత్మస్థైర్యంతో సాగాలి - మహిళా దినోత్సవ వేడుకల్లో వక్తలు - జిల్లా వ్యాప్తంగా వేడుకలు

ప్రజాశక్తి-విలేకరులు

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. పలువురు వక్తలు హాజరై మాట్లాడారు...

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బాలిక విద్యను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఐద్వా రాష్ట్ర నాయకులు పి. నిర్మల, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అలివేలమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కర్నూలు డివిజనల్ ఓరియంటేషన్ మేనేజర్ కేథరిన్ , ఐద్వా రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ సుబ్రహ్మణ్య కుమార్ , ఆంగ్ల అధ్యాపకురాలు అక్తర్ భాను, తెలుగు అధ్యాపకురాలు వెంకట లక్ష్మమ్మ లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పని గంటలు తగ్గించాలని వేతనాలు పెంచాలని ఓటు హక్కు ఇవ్వాలని క్లారా నాయకత్వాన్ని ఎన్నో పోరాటాలు చేసిన తర్వాత నుండే మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారు. కానీ నేడు ఈ పరిస్థితి లేదని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఆడపిల్ల పుట్టింది దగ్గర నుంచి పెరుగుతున్న ప్రతి దశలోనూ వివక్ష గురవుతోందన్నారు. మహిళలను మహిళగా కంటే మనిషిగా గుర్తించాలన్నారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో ఎంతో ముందంజలో ఉన్న నేటి సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల చిన్నచూపు తగ్గలేదన్నారు. సమాజంలో వెళ్లాలనుకున్న ఈ భావన పోవాలన్నారు. మహిళలు తమ హక్కుల కోసం ధైర్యంగా పోరాడాలన్నారు. ఆడపిల్లను చదువుకోవడానికి ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ బాబు, సాయి ఉదయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు (కలెక్టరేట్) ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు జ్యోతి నేతృత్వంలో కెవిఆర్ కాలేజీలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రమాదేవి హాజరై మాట్లాడుతూ మహిళలు దృఢ నిశ్చయంతో ముందుకు సాగితేనే అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని సూచించారు ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్, కెవిఆర్ కాలేజీ ప్రిన్సిపల్ ఇందిరా శాంతి, మెప్మా పిడి నాగశివలీల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగలక్ష్మిదేవి పాల్గొన్నారు. రాయలసీమ వర్సిటీలో సిడిసి డీన్ ఎస్తేరు రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వైస్ ఛాన్సర్ ఆనందరావుతో పాటు వర్సిటీ ఈసీ మెంబర్ శౌరిల్ రెడ్డి, డాక్టర్ పి.సురేఖ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో...

కర్నూలు (కార్పొరేషన్) కార్మిక, కర్షక భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఐద్వా సహాయ కార్యదర్శి కిరణ్మయి అధ్యక్షతన నిర్వహించారు. మహిళలకు చదువు ఉన్నప్పుడే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఐద్వా నగర అధ్యక్షులు ధనలక్ష్మి అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో మహిళలకు ఎలా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు రుణమాఫీ డబ్బులు వేయలేదని, పాలకుల మోసాలు తెలుసుకొని మహిళలు ఐక్య ఉద్యమాల ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. వైసిపి ఎంపీ, ఎమ్మెల్యేలు మహిళా సమస్యలు పట్టీపట్టనట్లు కాలం వెళ్ళబుచ్చుతున్నారన్నారు. ఐద్వా ఓల్డ్ సిటీ కార్యదర్శి పద్మ మాట్లాడుతూ మహిళలకు ఎక్కడా రక్షణ లేదని, మద్యం వల్లనే మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని, మద్యాన్ని ప్రభుత్వాలు నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిఐటియు నాయకులు ఉమాదేవి మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు. డివైఎఫ్ఐ మహిళా నాయకులు శిరీష, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.సుజాత మాట్లాడారు. మహేశ్వరి పాటలు పాడి మహిళలను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో రుద్రమ్మ, గూడూరు కేశమ్మ, గుడిపాడు నాగరాజమ్మ మహిళలు పాల్గొన్నారు.



వేడుకల్లో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర నాయకులు నిర్మల

ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో...

కర్నూలు ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో ప్రజా రవాణా అధికారి టేకి వెంకట రామం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జ్యోతి హాజరై మాట్లాడారు. ఉత్తమ సేవలు అందించిన మహిళా కండక్టర్లు వైఎన్.వసుంధర, పి.చెంగమ్మ, ఎం.జయమ్మ, కానిస్టేబుళ్లు ఎం.సులోచన. బి.దివ్యభారతిలను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోజా రమణి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కమర్షియల్ దానమ్మ, డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, పర్సనల్ ఆఫీసర్ సుధాకర్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో నిఖిలేష్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షత వహించారు. అతిథులుగా కర్నూల్ మాజీ కార్పొరేటర్ రాములు, నందికొట్కూరు కాంగ్రెస్ ఇంఛార్జి అశోక రత్నం పాల్గొన్నారు. **తుగ్గలి**లో వికలాంగుల, జ్యోతి మహిళా మండల సమాఖ్య మహిళల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎపిఎం రాధాకృష్ణ, సీసీ శేఖరు, పొదుపు సంఘాల అధ్యక్షురాలు చంద్రమ్మ, వికలాంగుల సంఘం అధ్యక్షురాలు ప్రసన్న, సీక్రెట్ సంస్థ డైరెక్టర్ తిప్పయ్య పాల్గొన్నారు. **సి బెళగల్** వెలుగు కార్యాలయంలో ఎంపీడీఓ రాముడు సమావేశం నిర్వహించారు. సష్టికి ప్రతి రూపం స్త్రీ అని కొనియాడారు.

టిడిపి ఆధ్వర్యంలో...

కర్నూలు (హాస్పిటల్) మాధవి నగర్‌లోని టిడిపి పాణ్యం ఇన్‌ఛార్జి గౌరు చరిత రెడ్డి స్వగృహంలో నారా చంద్రబాబు నాయుడుతో జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న అనంతరం నియోజకవర్గ మహిళ నాయకులతో కలసి ఆమె కేక్ కట్ చేశారు. ఓర్వకల్లు మండలం మహిళ నాయకురాలు జుజేదతో మాట్లాడారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి సుభద్రమ్మ, కల్లూరు మాజీ ఎంపీపీ వాకిటి మాధవి, తడకనపల్లె సర్పంచ్ సహారా బీ పాల్గొన్నారు. **కోడుమూరు** నియోజకవర్గంలోని టిడిపి మహిళలతో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జూమ్ మీటింగ్ ద్వారా ముఖాముఖిలో మాట్లాడారు. మహిళ అధికార ప్రతినిధి లతా, భాగ్య రత్నమ్మ, వరలక్ష్మిలను సత్కరించారు. నియోజకవర్గ ఇన్చార్జి ఆకే పోగు ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత స్వగృహంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

దిశా పోలీసులకు సన్మానం

కర్నూలు క్రైమ్ : మహిళ పోలీసులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుట్టా ఫౌండేషన్ ద్వారా సన్మానం చేశారు. డీఎస్పి వెంకట రామయ్య మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలి అంటే ముందు మహిళలు విద్యావంతులై ఉండాలని, విద్యావంతులైన స్త్రీలు జీవితంలో చక్కటి అవగాహనతో నిర్ణయాలు తీసుకోగలరని అన్నారు. బుట్టా ఫౌండేషన్ ద్వారా మహిళలకు, విద్యార్థులకు సేవలు చేస్తున్న బుట్టా రేణుకు అభినందనలు తెలిపారు. ఫస్ట్ స్టెప్ అధినేత రాజశేఖర్, సిఐ వెంకట రమణ, మహిళ ఎస్ఐ సోనీ, బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత, ఫౌండేషన్ సమన్వయకర్తలు ఖుద్దోస్, దాదాబి పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



రాయలసీమ యూనివర్సిటీలో వేడుకలు

జ్వరమొచ్చింది..!

- వణికిస్తున్న వైరల్ ఫీవర్

- భయపడాల్సిన అవసరం లేదంటున్న వైద్యులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లా వాసులను వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడేవారు ఎక్కువగా కనిపిస్తున్నారు. అయితే భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు..

కోవిడ్ పూర్తిగా తగ్గుముఖం పట్టి రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొన్న సమయంలో మళ్లీ చాలా మందికి జ్వరమొచ్చింది. ఎక్కడ చూసినా దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నారు. ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య అంతగా లేకపోయినా జ్వరం లక్షణాలు ఎక్కువ రోజులు ఉంటుండటంతో బాధితులు కంగారు పడుతున్నారు. గతంలో కోవిడ్ సోకి కోలుకున్న వారిలోనూ కొంత మంది మళ్లీ అనారోగ్యం బారిన పడుతున్నారు. జ్వరం వచ్చిన కొందరిలో దగ్గు, జ్వరం, శ్వాస సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, ఒళ్లనొప్పులు వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు జ్వర బాధితులతో దర్శనమిస్తున్నాయి. మరికొంత మంది ఇంటి వద్దే సొంత వైద్యం చేసుకుంటున్నారు. సాధారణ జ్వరాలే అయినప్పటికీ కార్పొరేట్ వైద్యులు కోవిడ్ లక్షణాలు కనపడుతున్నాయంటూ అవసరం లేకపోయినా ఆసుపత్రుల్లో అడ్మిట్ చేసుకుని ఖరీదైన పరీక్షలు చేస్తూ వారిని నిలువునా దోచుకుంటున్నారు. జ్వరం తగ్గినా కొంతమందిలో రెండు, మూడు వారాలకు పైగా పొడి దగ్గు, జలుబు తగ్గడం లేదు. దీనిని ఆసరాగా చేసుకుని మరి కొంతమంది వైద్యులు అవసరం లేకున్నా హైపవర్ యాంటి బయాటిక్‌ను ఇస్తూ రోగుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ వారి జేబులకు చిల్లులు పెడుతున్నారు. గత రెండు వారాలుగా వివిధ ప్రాంతాల్లో జ్వరాలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుండడం, ఇదే అదునుగా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ కూడా అంతకు రెండింతలు పెరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా సర్వేకు శ్రీకారం చుట్టింది. జ్వరాల బారిన పడే వారిలో అత్యధిక శాతం మందికి జ్వరం తగ్గినా జలుబు, దగ్గు వేధిస్తూనే ఉంది. 10 నుంచి 15 రోజుల వరకు దగ్గు తగ్గకపోతుండడం, రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉండడంతో కొంతమంది రోగులు ముందు జాగ్రత్త కోసం ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. వాస్తవానికి ఆసుపత్రుల్లో ఉండాల్సిన అవసరం లేదు. రోగుల భయాన్ని, జాగ్రత్తలను ప్రైవేటు ఆసుపత్రులు తమకు అనుకూలంగా మలచుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. కోవిడ్ అన్నివర్గాల ప్రజలను భయపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా లక్షలాది మంది కోవిడ్ బారిన పడి ఆర్థికంగా చితికిపోయారు. మరి కొంతమంది మొదటి స్టేజీలోనే అనేక సందర్భాల్లో కోవిడ్ బారిన పడ్డారు. అటువంటి వారిలో ఎక్కువ మందికి జ్వరం వస్తే నీరసం, తదితర బలహీనతలు బయటపడుతున్నాయి. మరి కొంత మంది కోవిడ్ భయంతో ముందు జాగ్రత్త కోసం నేటికి మాస్కులు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది వైద్యులు కోవిడ్‌ను బూచీగా చూపించి సాధారణ జ్వరం వచ్చిన రోగులకు కూడా రకరకాల పరీక్షల పేరుతో వారిని మరింత భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు అవసరం లేకపోయినా హైపవర్ యాంటి బయాటిక్ మెడిసన్స్ ఇస్తూ రోగులను రెండు రకాలుగా దోచుకుంటున్నారు. ప్రస్తుతం ఫ్లూ కారణంగా జ్వరం వస్తోందని, వైద్యుని సంప్రదించి మందులు వాడితే సరిపోతుందని, భయపడాల్సిన పని లేదని వైద్యులు చెబుతున్నారు.

పి.కోటకొండలో యువకుని దారుణ హత్య

- వివాహేతర సంబంధమే కారణం..?

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ మండలం పి.కోటకొండ గ్రామంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యారు. ఎస్ఐ భూపాలుడు తెలిపిన వివరాల మేరకు... బుధవారం సుంకులమ్మ, మారమ్మ దేవర ఉత్సవాలకు ఆ గ్రామానికి చెందిన బోయ లింగన్న అల్లుళ్ల జయరాముడు, రవి, సూర్య ప్రకాష్ వచ్చారు. క్రిష్ణగిరి మండలం పోతుగల్లు గ్రామానికి చెందిన సూర్య ప్రకాష్ (23) అనే వ్యక్తిని మామ లింగన్న, తోడు అల్లుళ్ళు రామళ్లకోటకు చెందిన జయరాముడు, రవి కత్తులతో దాడి చేసి హత్య చేశారు. ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతుని పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

శాసనమండలి పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమ నిబంధనలో పాటించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న ఉద్యానవన భవనంలో పిఒ , ఎపిఒలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలన్నారు. నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

-అశోకాలో రక్తదాన శిబిరం
-ప్రారంభించిన ట్రాఫిక్ డిఎస్‌పి నాగ భూషణం

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్ : ఆరోగ్యమైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ట్రాఫిక్ డిఎస్‌పి నాగభూషణం విజ్ఞప్తి చేశారు. బుధవారం నగర శివారులోని అశోక మహిళ ఇంజనీరింగ్ కళాశాలలోఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా వివిధ రకాల కల్చరల్, కాంపిటిటిస్ ప్రోగ్రామ్స్ ఘనంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ ఉమెన్స్ డేని పురస్కరించుకొని అశోకా ఎన్ఎస్ఎస్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను ట్రాఫిక్ డిఎస్‌పి నాగభూషణం, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కెజి. గోవింద రెడ్డి, కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రామ చంద్రరావు ప్రారంభించారు. రక్తదానం చేసిన 135 మంది విద్యార్థినిలను అభినందించి సర్టిఫికేట్ అందించారు. అశోకా ఆడిటోరియంలో హెచ్ అండ్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫస్టియర్ విద్యార్థినిలకు క్లైయిమేట్ ఛేంజ్, బేసిక్స్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ సోషియల్ గవర్నన్స్ పై ఎపిపిఐఎల్‌యు ఇఎస్‌జి అకాడమీ వారిచే నిర్వహించిన సెమినార్‌లో కరమ్ బోస్, అభిలాష్ లు హాజరయ్యారు. వీటితో పాటుగా అన్ని విభాగాల వారీగా వక్తృత్వ, వ్యాసరచన, డ్రాయింగ్, సింగింగ్, క్విజ్ వంటి పలు కల్చరల్, కాంపిటేటివ్ ప్రోగ్రామ్స్‌ని నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన వారికి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్, విభాగాధిపతుల చేతుల మీదుగా ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ జరిపారు.



ఓర్వకల్లు బైరెడ్డి కాలనీలో తాగునీటి ఎద్దడి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండల కేంద్రంలోని బైరెడ్డి కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం మంచినీటి కుళాయి వద్ద బైరెడ్డి కాలనీ వాసులతో కలిసి నీటి సమస్యను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో విపరీతంగా కుటుంబాలు పెరిగిపోయాయని ఇంటి నిర్మాణాలు కూడా పెరిగాయని నీటి అవసరం ఎక్కువగా ఉంటుందన్నారు. గత కొంత కాలం క్రిందట నీళ్ల పుష్కలంగా దొరికేవని ఇప్పుడు పబ్లిక్ కులాయిలకు నీళ్ల రావడంలేదన్నారు. అది కూడా తెల్లవారుజామున 5 నుండి 8 గంటల వరకు మాత్రమే నీళ్ల రెండు రోజులకు ఒకసారి వదులుతున్నారని పేర్కొన్నారు. ఆ టైంలో మోటర్లు ఉన్న వారికి మాత్రమే నీళ్ల అందుతున్నాయని మోటర్లు లేని ప్రజలు పబ్లిక్ కుళాయిల వద్ద పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారికి నీళ్ల వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఎండాకాలం కావడంతో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని ఇలాంటి టైంలో నీళ్ల చాలక తీవ్ర ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని అన్నారు. . ఈ కార్యక్రమంలో స్థానికులు లింగయ్య పుల్లయ్య ఏసన్న పాల్గొన్నారు.



తాగునీటి సమస్యను పరిశీలిస్తున్న సిపిఎం నాగన్న

ఉద్యమ నాయకులను గెలిపించండి : ఎస్‌టియు



మాట్లాడుతున్న హెచ్. తిమ్మన్న

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 13 న జరుగనున్న పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ నాయకులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని ఎస్‌టియు భవన్ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎస్. గోకారి అధ్యక్షతన జరిగినఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పైన కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. వారికి రావలసినటువంటి పిఆర్‌సి బకాయిలు, కరువు బత్యం బకాయిలు, భవిష్యనిధి, జీవిత బీమా బకాయిలు చెల్లించకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు.

కర్నూలు ఒకటి రెండు వార్డులలో ప్రచారం

కర్నూలు కార్పొరేషన్ : ఒకటో వార్డు, రెండో వార్డు ఖందేరి, ఖల్ల, వివిధ ప్రాంతాలలో, ఎమ్మెల్సీ పట్టభద్రు అభ్యర్థి పోతుల నాగరాజు, టీచర్ల అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆవాజ్ నగర కార్యదర్శి, మహమ్మద్ షరీఫ్, ఖలీల్, గౌస్ బాషా, అబ్దుల్ రెహమాన్, అబ్దుల్లా, సిఐటియు నగర నాయకులు మద్దిలేటి సుంకన్న, వెంకటేశ్వర్లు, మనీ, శేఖర్, ఫిలాప్ పాల్గొన్నారు.

పోతుల నాగరాజు గెలుపుకోసం ప్రచారం

ప్రజాశక్తి- క్రిష్ణగిరి :మండలంలోని ఎరుకల చెరువు తొగుడిచేడు గ్రామాల్లో పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు గెలుపుకోసం ఆయా ప్రజా సంఘాలు బుధవారం ప్రచారం జోరుగా సాగించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరావు, నాయకులు వెంకటేశ్వర్లు ప్రచారానికి మద్దతుగా నిలిచి పోరాడే నాయకులను ఎన్ను కోవాలని ఓటర్లను కోరారు. పోతుల నాగరాజు సమాజ అభివృద్ధికి నిరంతరం పాటు పడే వ్యక్తి అని నిరుద్యోగుల సమస్యలపై ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తారన్నారు.



క్రిష్ణగిరిలో ప్రచారం చేస్తున్న నాగేశ్వరావు, ఈశ్వరయ్య



ఖందేరిలో ప్రచారం చేస్తున్న షరీఫ్ , తదితరులు

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించండి

తుగ్గలి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజును, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డిని గెలిపించాలని కోరుతూ తుగ్గలి మండలంలో గిరిజన తండాలలో సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు ప్రచారం చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పొరపాట్లకు తావివ్వకుండా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ నోడల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బందోబస్తు, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, మెటీరియల్ మేనేజ్‌మెంట్, బ్యాలెట్ బాక్సులు, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ బందోబస్తు కు సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని డిఎస్‌పి వెంకటాద్రికి సూచించారు. అన్ని డివిజన్లలో రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రత ఉండాలన్నారు. అనంతపురానికి కూడా ఎస్కార్ట్‌తో పంపాలన్నారు. మ్యాన్ పవర్ మేనేజ్‌మెంటులో భాగంగా ఎన్నికల పోలింగ్ సిబ్బందికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జడ్‌పి సిఇఒ పర్యవేక్షణలో డిఐఒ కలెక్టరేట్ ఎఒ ఈ ప్రక్రియను నిర్వహించాలన్నారు.. పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి పొరపాట్లు జరుగకూడదన్నారు..ఎన్నికల నిబంధనలను అనుసరించి తయారు చేసిన చెక్‌లిస్ట్ ప్రకారం మెటీరియల్ ను ఎన్నికల సిబ్బందికి అందచేయాలన్నారు. సిబ్బందికి కూడా చెక్ లిస్ట్ అందచేసి, చెక్ లిస్ట్ ప్రకారం మెటీరియల్ అందిందా లేదా అక్కడే టెంట్‌లో కూర్చుని చెక్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెటీరియల్ తీసుకునే ప్రతి అధికారి తప్పని సరిగా శిక్షణ పొంది ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డివిజన్ల వారీగా బ్యాలెట్ బాక్సులు అన్నీ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఓటర్లు ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలకు జంబో బ్యాలెట్ బాక్సులు వినియోగించడం జరుగుతోందని, వీటిని హనుమకొండ నుండి ఈ రోజు రాత్రికి తెప్పించాలని డ్వామా పిడి అమర్ నాథ్ రెడ్డి ని ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ ను సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులకు అంద చేయాలని, వీటిని చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో వెబ్ కాస్టింగ్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వీడియోగ్రఫీ ఏర్పాటు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడి ప్రతాప్ సూర్య నారాయణరెడ్డి ని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం నుండి బ్యాలెట్ పేపర్ మోడల్ తెప్పించుకుని ఫోల్డింగ్ ఎలా చేయాలి తదితర అంశాల్లో శిక్షణ ఇప్పించాలని డిపిఒ నాగరాజ నాయుడుకు సూచించారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్‌డిఒలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



మెడికవర్ హాస్పిటల్ ప్రత్యేక బ్రోచర్ విడుదల చేస్తు కలెక్టర కోటేశ్వరావు దంపతులు

మెడికవర్ ప్రత్యేక ప్యాకేజీ విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు మెడికవర్ హాస్పిటల్స్ వారు జిల్లా కలెక్టర్ గెస్ట్ హౌస్‌లో ప్రతిష్టాత్మకమైన ప్యాకేజీని కలెక్టర్ పి.కోటేశ్వరరావు దంపతుల చేతుల మీదుగా మెడికవర్ వారి ప్రత్యేక ప్యాకేజీ పోస్టర్‌ను విడుదల చేశారు. మెడికవర్ హాస్పిటల్స్ ప్రపంచ మహిళల దినోత్సవం సందర్భంగా రూ.5000 విలువ గల ప్యాకేజీ ని కేవలం రూ. 600 అందిస్తుంది. ఈ అవకాశం 31 మార్చి 2023 వరకు మాత్రమే.ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ దంపతులు కోరారు. వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్ రెడ్డి ,సెంటర్ హెడ్ నీలా రెడ్డి , మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

10 నుండి విద్యార్థులకు రాగి జావా

కర్నూలు కలెక్టరేట్ : జగనన్న గోరుముద్ద(మధ్యాహ్నబోజనంలో అదనంగా రాగిజావా ను వారంలో మూడు రోజులు అనగా, మంగళ, గురు, శని వారాలలో విద్యార్థులకు రాగిజావ అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్ పాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10న జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు రాగి జావా అందజేసే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.



మైపర్ లో ఘనంగా హోలీ వేడుకలు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

నగరంలోని ఏ క్యాంపు లో ఉన్న మై పర్ విద్యాసంస్థలో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాదాపుగా వెయ్యి మందికి పైగా విద్యార్థులు వేడుకల్లో పాల్గొని హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించగా రీబర్న్ ఫిట్నెస్ స్టూడియో ఆధ్వర్యంలో హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఇఒ సి మంతు కుమార్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో తొలిసారిగా ఇలాంటి వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు.


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మగాళ్లే... ఆడాళ్లై..!

- మహిళలుగా మగాళ్లు.. - అక్కడ ఆ రెండు రోజులు అంతే..!

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

హోళి అంటే.. కాముని దహనం, రంగులు చల్లుకోవడం.. ఇదే కదా.. కర్నూలు జిల్లాలో మాత్రం ప్రత్యేకమైన.. ఓ వింతైన ఆచారం కొనసాగుతోంది. హోళి వచ్చిందంటే చాలు.. 'జంబలకిడి పంబ' తరహాలో మగాళ్లు ఆడవారై పోతారు. తమ కోరికలు నెరవేరేందుకు ఆడవాళ్లలాగా సింగారించుకుని.. రతి మన్మథులకు ప్రత్యేక పూజలు చేస్తారు. హోళి అంటే అందరికీ రంగుల కేళి.. ఆ ప్రాంతంలో రతి మన్మథులను మెప్పించి, ఒప్పించి తమ మొక్కులను తీర్చుకోవడానికి పురుషులు స్త్రీలుగా మారి రెండు రోజులు పూజలు నిర్వహిస్తారు. అలా స్త్రీలుగా వేషం ధరించి పూజలు చేసిన వారికి సంవత్సరమంతా ఎలాంటి ఆపదలూ రావని ఆ గ్రామస్తుల నమ్మకం. ఆ నమ్మకంతోనే ఐదేళ్ల పిల్లోడి నుంచి 60 ఏళ్ల వృద్ధులు సైతం ఈ రతి మన్మథ పూజ కోసం మహిళగా సింగారించుకునే ఆచారం కర్నూలు జిల్లాలో ఆనవాయితీగా వస్తోంది. ఆదోని మండలం సంతెకుడ్లూరు గ్రామంలో హోళి పండగ వచ్చిందంటే.. 'జంబలకిడి పంబ' సినిమా తరహాలో వింత ఆచారం కొనసాగుతోంది. ఈ గ్రామంలో తరతరాల నుంచి ఇలా వింతైన సంప్రదాయం నడుస్తోంది. మగాళ్లు హోళి రోజున చీరలు కట్టుకుని.. మహిళ్లలా సింగారించుకుంటారు. అనంతరం ఆనవాయితీగా నిర్వహించే రతి మన్మథుడికి పూజలు చేసే వేడుకల్లో పాల్గొంటారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి కర్ణాటక రాష్ట్రం నుంచి సైతం చాలామంది యవకులు వస్తారు. తాత, ముత్తాతల నుంచి ఈ పండగను నిర్వహించుకుంటున్నారు. ఆరోగ్యం, పెళ్లి, విద్యా సమస్యలు... ఇతర ఎలాంటి సమస్యలు రావని అక్కడి వారి నమ్మకం. ఆంధ్రా, కర్ణాటక సరిహద్దు ప్రాంతం కావడం వల్ల ఈ వింత ఆచారం చూసేందుకు కర్ణాటక నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివస్తారు.

ఎన్నికలకు ముందు ఉద్యోగులకు హామీలా

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

నాలుగు రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు పెట్టుకొని ఉద్యోగులకు రాష్ట్ర మంత్రులు హామీలను ఇవ్వడం ఎన్నికల నిబంధనావళికి విరుద్ధం కాదా అని టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్ ప్రశ్నించారు. బుధవారం గోనెగండ్లలోని టిడిపి కార్యాలయం వద్ద టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ఏనాడూ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిల గురించి మాట్లాడలేదని తెలిపారు. కనీసం సకాలంలో జీతాలు కూడా ఇవ్వని ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికలను నాలుగు రోజుల్లో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులు ఉద్యోగులకు హామీలను ఇవ్వడం ఎన్నికల నిబంధనావళిని ఉల్లంఘించడమేనని చెప్పారు. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు రాష్ట్ర ప్రభుత్వ హామీల మాయలో పడకూడదని కోరారు. గాజులదిన్నె హనుమంతు, ఎన్‌వి.రామాంజనేయులు, కృష్ణమ నాయుడు, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, కొత్తింటి ఫక్రుద్దీన్, గాజులదిన్నె సంజన్న, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- సిఐటియు అధ్యక్షులు రాధాకృష్ణ
- ప్రజాసంఘాల ప్రచారం

ప్రజాశక్తి-ఆలూరు


ఆలూరు : మొలగవల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. బుధవారం మొలగవల్లి, ముసానహళ్లిలో సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణస్వామి మాట్లాడారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఉపాధ్యాయ సమస్యలపై, పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు, భృతి కూడా కల్పించాలని ప్రభుత్వాలపై దశలవారీగా ఆందోళన చేశారని తెలిపారు. అలాంటి ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పోరాడే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి పెద్దల సభకు పంపించాలని కోరారు. సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, సత్యనారాయణ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా, గోపాల్ పాల్గొన్నారు. **దేవనకొండలో** ప్రచారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్ దేశాయ్, ప్రజా సంఘాల నాయకులు వీర శేఖర్, నరసరావు మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ సమస్యలపై పోరాడే నాయకులను ఎన్నుకోవాలని కోరారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు యూసుఫ్, బడేసాహెబ్, నెట్టేకల్, రామాంజి, అశోక్, మధు, భాస్కర్ పాల్గొన్నారు. **ఆదోని** పట్టణం కాజీపురలో ప్రచారం నిర్వహించారు. సిఐటియు నాయకులు లక్ష్మన్న, డివైఎఫ్ఐ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు. కరపత్రాలు పంచుతూ ఓటును అభ్యర్థించారు. అలాగే రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిఐటియు నాయకులు లింగన్న, తిక్కప్ప తదితరులు కోర్టు, సబ్ కలెక్టర్ కార్యాలయం, రైల్వే స్టేషన్ రోడ్డులో ప్రచారం నిర్వహించారు. **పెద్దకడబూరు** మండలంలోని జాలవాడి, కంబాలదిన్నె, నాగలాపురం, ఓంనగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఈ.తిక్కన్న, రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.పరమేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈ.నాగిరెడ్డి, బి.దాసు, డివైఎఫ్ఐ నాయకులు బి.రంగముని, వ్యకాస మండల కార్యదర్శి హనుమంతు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడుతున్న బీసీ నాయకులు పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. **హోళగుంద** బస్టాండ్‌లో, ఎస్సీ కాలనీ, రాజానగర్, దిడ్డి కాలనీ, బుడుగుజంగిల్ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి పిడిఎఫ్ బలపరిచిన పోతుల నాగరాజు, నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు వెంకటేష్, నాగరాజు, రామాంజనేయులు, రాముడు పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)లో** ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నరాజు, యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీకాంత్ రెడ్డి, విజయకుమార్, సిఐటియు మండల కార్యదర్శి రాముడు మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. ప్రజా సంఘాల నాయకులు, ఎస్‌టియు నాయకులు బసవరాజు, ఎల్లప్ప, అడివన్న, ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రాజు, ఎఐఎస్ఎఫ్ నాయకులు వీరేష్, ఎఐవైఎఫ్ నాయకులు జీవన్ పాల్గొన్నారు.


దేవనకొండలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


పెద్దకడబూరులో


హోళగుందలో ప్రచారం...


ఆదోనిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు




అఘాయిత్యాలకు పాల్పడవద్దు..

- ముందుంది ఉజ్వల భవిష్యత్తు - డీఎస్పీ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - ఆదోని

తల్లిదండ్రులు దండించారని, ఉపాధ్యాయులు అవమానించారని, కావల్సింది కొనివ్వలేదని క్షణకావేశంలో యువత అఘాయిత్యాలకు పాల్పడడం తగదని, సహనం పాటిస్తే ఉజ్వల భవిష్యత్తు ముందుంటుందని ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో 20వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న కారణాలు సాకు చూపి కొందరు ఇల్లు వదిలి వెళ్తున్నారని తెలిపారు. కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సింది పోయి అఘాయిత్యాలకు పాల్పడి వారిని దుఃఖ సాగరంలోకి నెట్టడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు. తరగతి గదిలో సిబ్బంది బోధించే సబ్జెక్టును శ్రద్ధగా విని, మంచిగా చదివి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి జీవితంలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. వృత్తి విద్యా కోర్సులు అభ్యసించడం వల్ల ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. మద్యం, డ్రగ్స్ అలవాటు ఉన్న వారికి దూరంగా ఉండాలని సూచించారు. బైకులపై ర్యాష్ డ్రైవింగ్, చేయడం వల్ల చిన్న వయస్సులోనే విద్యార్థులు చనిపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించి యువత మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ సంగటి దేవదానం మాట్లాడారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్, ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులు చేసి అప్రెంటిషిప్ కాగానే ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులవుతారని తెలిపారు. ఉన్నచోటనే ఉద్యోగాలు లభిస్తున్నాయని, మంచి మార్కులతో చదివి భవిష్యత్తులో స్థిరపడాలని కోరారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ బాష, అధ్యాపకులు రాజా రంగా, వీరేష్, దినకర్, డాక్టర్ ఖాలిక్, డాక్టర్ సలోమి, మోనా పరమగీతం, సౌజన్య, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.



ఆదోనిలో మాట్లాడుతున్న డీఎస్పీ వినోద్ కుమార్

పశు పోషణలో జాగ్రత్తలు పాటించాలి

- పశు వైద్యాధికారి మహేష్

ప్రజాశక్తి - చిప్పగిరి

పశుసంపద ఉన్న ప్రతి రైతూ పోషణలో జాగ్రత్తలు పాటించాలని పశు వైద్యాధికారి మహేష్ సూచించారు. బుధవారం నేమకల్లు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులు ఉన్న రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పశుపోషణలో జాగ్రత్తలు పాటించి వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. ఏరూరు, నేమకల్లు గ్రామాల్లో దాదాపు 300 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామని తెలిపారు. పాడి రైతులు సకాలంలో గుర్తించి ఎద సూదులను వేసుకోవాలని సూచించారు. ప్రతి పశువుకూ బీమా చేయించుకోవాలన్నారు.


పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న మహేష్

హక్కుల కోసం సమిష్టి ఉద్యమం

- ఘనంగా మహిళా దినోత్సవం


మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ సంబరాలు


ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న నాగమణి


ఆదోనిలో గుడిసె కృష్ణమ్మను సన్మానిస్తున్న భాష్యం స్కూలు ఉద్యోగులు

ప్రజాశక్తి - ఆదోని

రెవెన్యూ డివిజన్ కేంద్రమైన ఆదోనిలో బుధవారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. హక్కుల కోసం మహిళలు సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

మున్సిపల్ కార్యాలయంలో...

ఆదోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంతకుముందు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, ఉద్యోగులు ఉరుకుందమ్మ, రాజేశ్వరి ఉన్నారు. అలాగే పట్టణంలోనే భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు గుడిసె కృష్ణమ్మకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్కూలు ఉద్యోగులు ఉన్నారు. అలాగే పట్టణంలోని మిల్టన్ గ్రామర్ హైస్కూలులో కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ ఆర్.మోహన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్మన్ బి.శాంత హాజరై మాట్లాడారు. సిఇఒ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ బి.నాగరాజు, జెసి.సుశీల, మరియమ్మ, మెహరున్నీసా పాల్గొన్నారు. పట్టణ ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మ ఇవ్వాలంటే తల్లి ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. గర్భం దాల్చిన సమయంలో పౌష్టికాహారం, సమతుల్య ఆహారం తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తూ ఉండాలని సూచించారు. అలాగే ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి సుధాకు ఎస్ఎఫ్ఐ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, గౌస్ ఉన్నారు. అలాగే పట్టణంలోని పిఒడబ్ల్యు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు సుజ్ఞానమ్మ మాట్లాడారు. ఆధునిక సమాజంలో కూడా మహిళలు లింగ వివక్షకు, అణిచివేతలకు గురవుతున్నారని తెలిపారు. నాయకులు కళావతి, సులోచన, సుంకన్న పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** యుటిఎఫ్, ఎస్‌టియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు ఎంకె.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, ఎస్‌టియు జిల్లా కార్యదర్శి ఎస్.సుజాత మాట్లాడారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే మహిళల్లో చదువుతోపాటు, ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పెంపొందాలని తెలిపారు. ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. మాణిక్యమ్మ, యుటిఎఫ్ మహిళా నాయకులు నాగజ్యోతి, వరలక్ష్మి, నాగసరస్వతి పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. సిద్ధార్థ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వేణుగోపాల్ ఆచారి, ప్రిన్సిపల్ కమల సుజాత మాట్లాడారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని, స్త్రీని అక్షరాస్యత వైపు మళ్లించాలని తెలిపారు. **ఆలూరులోని** గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. మదర్ థెరిస్సా, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దేవదానం, విశ్రాంత వార్డెన్ అనంత శయనం మాట్లాడారు. సమాజంలో మహిళలపై దాడులు, హత్యలు చేస్తూ భయానక వాతావరణం సృష్టించి అల్లరి మూకలు మృగాలుగా రెచ్చిపోతున్నారని తెలిపారు. మహిళాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి, సుధామూర్తి, మేరీ క్యూరి, మదర్ థెరిస్సా, సరోజిని నాయుడు వంటి వీరవనితలు చేసిన కృషిని కొనియాడారు. అనంతరం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శారా ఎస్తేరమ్మ, మెయిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజులాదేవిని శాలువా, పూలమాలలతో సన్మానించారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శి రామాంజినమ్మ, గ్రంథాలయ కమిటీ ఛైర్మన్ రామ్మూర్తి, మొలగవల్లి గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్, వార్డు వాలంటీర్లు అనసూయమ్మ, లలిత, వినిత, శైలజ, భాగ్యమ్మ, లలితమ్మ పాల్గొన్నారు. **హోళగుందలోని** సీజనల్ హాస్టల్‌లో ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ చిన్నహ్యాట నాగరాజు, మైనారిటీ నాయకులు బిఎం.అమీర్ సాబ్ మాట్లాడారు. మహిళలకు సమాన హక్కులు ఉన్నాయని, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు దుర్గయ్య, సోయాబు పాల్గొన్నారు. **మంత్రాలయం** మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఫెసలిటేటర్ భీమేష్ మాట్లాడారు. రిలయన్స్ ఫౌండేషన్ వారు మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్డిప్ విస్తరణాధికారి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలో మొదటి బహుమతి మంగలి మహేశ్వరి, ద్వితీయ బహుమతి జి.ఉషారాణి, తృతీయ బహుమతి సి.ఉషకు సర్పంచి మేకల సుజాత, జడ్‌పిటిసి గోవిందమ్మ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఎంపిటిసి వెంకోబు, వైస్ సర్పంచి రాముడు, వైసిపి నాయకులు రోగప్ప, లక్ష్మయ్య, హనుమంతు, నారాయణ, నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ బొజ్జప్ప పాల్గొన్నారు. అలాగే స్థానిక పోలీసు స్టేషన్‌లో మహిళా పోలీసులకు ఎస్ఐ వేణు గోపాల్ రాజు శాలువాతో సన్మానించారు. మహిళ పోలీసులు గోరీభీ, శాంతి, అరుణలతో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఎఎస్ఐ ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు. **దేవనకొండ** మండల సమాఖ్య కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షులు సుంకులక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళలు హక్కులు, వారి సమస్యలపై అవగాహన కల్పించారు. మహిళలకు మ్యూజికల్ ఛైర్స్, లెమన్ స్పూన్ ఆటల పోటీలు నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ అపార్డ్ సంస్థ ప్రతినిధులు మధు, వీరమ్మ, అమృత కుమారి, వైకెపి హెచ్‌డిసిసి నరసన్న పాల్గొన్నారు.


జిల్లా అదనపు జడ్జి సుధాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ


హోళగుందలో


ఆలూరులో


మంత్రాలయంలో బహుమతులు అందజేస్తున్న నాయకులు


పెద్దకడబూరు ఎపిజిబిలో మహిళలను సన్మానిస్తున్న మేనేజర్ హనుమంతప్ప

గంగవరంలో ఘనంగా మారమ్మ దేవర

ప్రజాశక్తి - నందవరం

మండలంలోని గంగవరం గ్రామంలో వెలిసిన గ్రామ దేవత మారమ్మవ్వ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం మారెమ్మ కుస్మాండపల్లి నిర్వహించి, ఉదయాన్నే గ్రామస్తులందరూ ప్రతి ఇంటి నుంచి గ్రామ దేవతకు కుంభాలతో పూజలు నిర్వహించారు. గ్రామదేవతకు పూజలు చేయడంతో గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, ప్రజలు సుఖశాంతులతో ఉంటారని నమ్మకంతో గ్రామ దేవతను పూజిస్తారు. దేవరకు మాజీ సర్పంచి విరుపాక్షి రెడ్డి, గ్రామ పెద్దల సమక్షంలో పూజలు నిర్వహించారు.

టిడిపి రాష్ట్ర బోయ సాధికారిక కమిటీ సభ్యులుగా వీరేష్

ప్రజాశక్తి - నందవరం

టిడిపి రాష్ట్ర బోయ సాధికారిక కమిటీలో నందవరం మండలం మిట్టా సోమాపురం గ్రామానికి చెందిన బోయ వీరేష్ సభ్యులుగా నియమితులయ్యారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి ఆశీస్సులతో తమకు పదవి దక్కిందని తెలిపారు. పార్టీకి, వాల్మీకులకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి గ్రామాల్లో తిరిగి వాల్మీకులకు టిడిపి చేస్తున్న న్యాయాన్ని వివరిస్తూ, వాల్మీకులను ఐక్యంగా చేసి బీవీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. కమిటీ సభ్యులుగా నియమితులైన వీరేష్‌కు వివిధ గ్రామాల టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగొద్దు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గూడూరు (తిరుపతి)

అధికార పార్టీ ఒత్తిళ్లకు అధికారులు లొంగితే ప్రజాస్వామ్యవాదులంతా ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. తిరుపతి జిల్లా గూడూరులోని సిఐటియు కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఎన్నికల కమిషనర్ పటిష్టంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాకాకుండా అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగిపోతే ప్రజాస్వామ్యవాదులంతా ఏకమై ప్రతిఘటిస్తారని హెచ్చరించారు. టీచర్లను, ఉద్యోగులను భయపెట్టి ఓట్లు గుంజాలని అధికార పార్టీ ప్రయత్నాలు చేస్తోందని, ఇది మంచిది కాదన్నారు. పిఆర్‌సి సందర్భంగా ఒక్కో ఉద్యోగికి వారి సర్వీసు మొత్తంలో రూ. 20 లక్షలు నష్టం వాటిల్లిందని, అధికార పార్టీ డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసి గెలవాలనుకోవడం ఉద్యోగుల, ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. అధికార పార్టీ నకిలీ ఓట్లను సృష్టించి, ఏజెంట్లను బెదిరించి, ఓట్లు వేసుకునే ప్రయత్నాలు చేస్తోందని, నకిలీ ఐడి కార్డులు తయారు చేశారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ అక్రమ పద్ధతులను ఎన్నికల కమిషనర్ నివారించాలని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క డిఎస్‌సి కూడా ప్రకటించలేదన్నారు. నాడు-నేడు పేరుతో ఉన్న స్కూళ్లను తగ్గించి, ఉపాధ్యాయులపై ఒత్తిళ్లు తెచ్చి, వాళ్లకి నిద్రాహారం లేకుండా చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెల్లూరు యాదగిరి, సిపిఎం నాయకులు మిరియం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

17న బడ్జెట్

- సమావేశాలకు 50 మంది నోడల్ అధికారులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 17వ తేదీన ప్రవేశపెట్టనున్నారు. ఈ మేరకు ఆర్థికశాఖ ఏర్పాట్లు చేస్తోంది. 17న బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం 18, 19 తేదీలను సభకు సెలవుగా ప్రకటించి, 20వ తేదీన సమావేశాలను ప్రారంభించాలని నిర్ణయించారు. సమావేశాల సందర్భంగా శాసనసభ సచివాలయానికి సహకరించేందుకు ప్రతిశాఖ నుంచి కొంతమంది నోడల్ అధికారులను నియమించాలని నిర్ణయించారు. మొత్తం 50 మంది మధ్యస్థాయి అధికారులను నియమించి ఆ మేరకు శాసనసభకు కూడా వివరాలు అందించారు. సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడం, సమాధానాలు చెప్పే అధికారులకు సహకరించడం ఈ నోడల్ అధికారుల బాధ్యతగా నిర్ణయించారు.

వైసిపి హయాంలో

ప్రజాస్వామ్యం అపహాస్యం

తిరుపతిలో ఏడువేల దొంగ ఓట్లు : నారాయణ, మురళి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

'వైసిపి హయాంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయ్యింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లను భారీగా నమోదు చేసిన అధికారిని ఉరితీసినా పాపం లేదు. దొంగ ఓట్ల కోసం ఓ మహిళకు 18 మంది భర్తలను సృష్టించారు' అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా పిడిఎఫ్ అభ్యర్థుల విజయం తథ్యమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలో దొంగ ఓట్లు నమోదైన ఇళ్లకు వెళ్లి నారాయణ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి క్షేత్రస్థాయిలో బుధవారం పర్యటించి పరిశీలించారు. ఒక్కో ఇంట్లో 30 ఓట్లు, 11 ఓట్లు నమోదై ఉన్న పరిస్థితిని పరిశీలించారు. తిరుపతి యశోదనగర్ 18-1-90/12జి ఖాళీ ప్రదేశంలో పది, సుందరయ్యనగర్ ఒకటో క్రాస్ వలంటీర్ ఇంట్లో 12 ఓట్లు నమోదయ్యాయని గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే జగన్మోహన్‌రెడ్డి దొంగ ఓట్లకు తెరలేపారన్నారు. సినిమాల్లో ద్రౌపదికి ఐదుమంది భర్తలని విన్నామని, ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఓ మహిళకు 18 మంది భర్తలు ఉన్నట్లుగా నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ఒక్క తిరుపతిలోనే ఏడు వేల దొంగ ఓట్లు ఉన్నాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి నియోజకవర్గంలో ఈ దొంగ ఓట్ల దందా కొనసాగుతుండటం దుర్మార్గమన్నారు. అప్రజాస్వామిక తీరును ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మురళి, సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, మాధవరెడ్డి, వేణు, బుజ్జి, శ్రీను పాల్గొన్నారు.



నకిలీ ఓట్లను చూపుతున్న నారాయణ, తదితరులు

సచివాలయాల్లో 13,995 ఖాళీలు

- అత్యధికంగా పశుసంవర్ధక శాఖలోనే

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో భారీగా ఖాళీలు నెలకొన్నాయి. తాజాగా 13,995 ఖాళీలున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిల్లో కొన్ని శాఖలు మినహా మిగిలిన వాటిని భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని భావిస్తోంది. సచివాలయాలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలపైనా దృష్టి సారిస్తోంది. ఈ మేరకు అన్ని శాఖలకూ ప్రభుత్వం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీల్లో అధికంగా పశుసంవర్ధక శాఖలోనే కనిపిస్తున్నాయి. ఈ శాఖలో 4,765 పశుసంవర్ధక సహాయకుల ఖాళీలు ఉండగా, విద్యుత్‌శాఖలో గ్రేడ్-2 ఖాళీలు 1,127 ఉన్నట్లు తేలింది. ఉద్యానవన సహాయకుల పోస్టులు 1,496, గ్రేడ్-3 మహిళా పోలీస్ పోస్టులు 1092, గ్రామ సర్వేయర్ సహాయకుల పోస్టులు 1,027 ఖాళీగా ఉన్నాయి.

మొత్తం ఖాళీల్లో ఏవి అవసరమున్నాయి, వేటిని త్వరగా భర్తీ చేయాలి, ఎందులో తదుపరి నియామకాలు అవసరం లేదన్నదానిపైనా ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. మహిళా పోలీస్, గ్రామ సర్వేయర్ సహాయకు లు, మున్సిపల్, పట్టణాభి వృద్ధి శాఖ పరిధిలోకి వచ్చే వార్డు సౌకర్యాల కార్యదర్శులు, ప్లానింగ్, రెగ్యులేటరీ కార్యదర్శి, పారిశుధ్యం, పర్యావరణం, విద్య, వార్డు పాలన, వార్డు సంక్షేమానికి సంబంధించిన కార్యదర్శుల పోస్టుల ఖాళీలను భర్తీ చేయరాదని ప్రాథమికంగా నిర్ణయించారు. ఇటువంటి ఖాళీలే 3,905 వరకు ఉన్నట్లు తేలింది. మరికొన్ని పోస్టులను స్థానిక భౌగోళిక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత భర్తీ చేయాలని నిర్ణయించారు.

జాబ్ చార్టు లేని పోస్టులు

దాదాపు ఎనిమిది కీలక శాఖల్లో గ్రామ, వార్డు సచివాయాల్లో పోస్టులకు ఇంకా జాబ్ చార్టు కూడా ఖరారు కాలేదు. ఇవి ఆయా శాఖల ఉన్నతాధికారుల వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు తేలింది. సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని సంక్షేమం - విద్య సహాయకులను ఎలా వినియోగించుకోవాలో నిర్ణయించుకోలేక, అంతర్ శాఖలతో ఒక కమిటీ వేశారు. ఈ కమిటీ నివేదిక రాకపోవడంతో వారికి జాబ్ చార్టు ఖరారు చేయలేదు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్యుత్, అంగన్వాడీ పోస్టుల జాబ్ చార్టు అంశం ఆయా శాఖాధిపతుల వద్దనే ఇంకా పెండింగ్‌లో ఉండగా, పట్టు శాఖకు సంబంధించి ఆ శాఖ మంత్రి వద్దనే పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

పలు శాఖల్లో ఖాళీల వివరాలు

విభాగం	ఖాళీలు
పశుసంవర్ధక అసిస్టెంట్	4,765
ఉద్యానవన అసిస్టెంట్	1,496
ఎనర్జీ అసిస్టెంట్	1,127
మహిళా పోలీస్	1,092
గ్రామ సర్వేయర్ అసిస్టెంట్	1,027
ఇంజినీరింగ్ అసిస్టెంట్	982
పంచాయతీ అసిస్టెంట్	731
సంక్షేమ-విద్య అసిస్టెంట్	543
వార్డు సౌకర్యాల అసిస్టెంట్	459
వార్డు ప్లానింగ్ సెక్రటరీ	436

మహిళలకు రక్షణ కరువు : నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని, ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు సైతం రక్షణ కరువైందని జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ.. తాడేపల్లిలో సిఎం నివాసానికి కూత వేటు దూరంలో ఓ అంధురాలిని గంజాయి మత్తులో హత్య చేస్తే దానిని కప్పిపుచ్చేలా ప్రభుత్వం వ్యవహరించిందే తప్ప రాష్ట్రంలో గంజాయి లేకుండా చేస్తామనే మాట కూడా చెప్పలేకపోయిందన్నారు. జనసేన అధికారంలోకి వస్తే గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని, సోషల్ మీడియాలో మహిళలపై అసభ్య పోస్టులు పెడితే తీవ్రంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లకు జనసేన కట్టుబడి ఉందన్నారు.

రాజధాని భూములమ్మితే ఊరుకోం

కళ్లకు నల్ల రిబ్బన్లతో రాజధాని మహిళా రైతుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదని, రాజధానిలో ఒక్క ఎకరం అమ్మినా ఊరుకునేది లేదని తుళ్లూరు రైతులు హెచ్చరించారు. రాజధాని నిర్మాణం, అభివృద్ధికి మాత్రమే భూములను వినియోగించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు రాజధాని ప్రాంతం తుళ్లూరులోని రైతు దీక్షా శిబిరంలో రాజధాని మహిళా రైతులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్రభుత్వంపై నిరసన తెలిపారు. రాజధానిని విశాఖకు మార్చుతున్నామని పదే పదే ప్రకటించడం, రైతులిచ్చిన భూములను అమ్మకానికి పెట్టడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతేనని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారంతో 1177వ రోజుకు చేరాయి. సిఆర్‌డిఎ పరిధిలోని నవులూరు సమీపంలోని బైపాస్ రోడ్డు పక్కన పదెకరాలు, దొండపాడు దగ్గర పిచికలపాలెం వద్ద నాలుగెకరాలను ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, నవులూరు దగ్గర ఎకరా భూమి ధర రూ ఐదు కోట్ల 94 లక్షల 50 వేలు, పిచికలపాలెం దగ్గర రూ.ఐదు కోట్ల 41 లక్షల 4 వేల 400గా ధర నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంపై రాజధాని రైతులు, మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతు కాటా అప్పారావు, మరికొందరు మహిళా రైతులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమరావతి రాజ ధానిపై విషం చిమ్ముతూనే ఉందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు కూడా రైతులను ఆవేదనకు గురిచేసిందని అన్నారు. మూడేళ్లుగా రైతులు మానసిక వేదనతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, అనేక మంది చనిపోయారని, అయినా ప్రభుత్వానికి జాలి, దయ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తుళ్లూరు, అనంతవరం, నెక్కల్లు, వెలగపూడి, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.



తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో కళ్లకు నల్లరిబ్బన్లతో నిరసన తెలుపుతున్న మహిళా రైతులు

అగ్రిగోల్డు బాధితుల కోసం

బడ్జెట్‌లో రూ.3 వేల కోట్లు కేటాయించాలి

- 15, 16 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహార దీక్షలు
- ముప్పాళ్ల నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అగ్రిగోల్డు బాధితులను ఆదుకునేందుకు బడ్జెట్‌లో రూ.3 వేలకోట్లు కేటాయించి, మూడు నెలల్లోగా సమస్యను పరిష్కరించాలని అగ్రిగోల్డు కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్పటికీ పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే జూన్ నుంచి ఉద్యమాన్ని తీవ్రతరం చేయడంతోపాటు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు. విజయవాడలోని దాసరి భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్రిగోల్డు బాధితులకు అండగా నిలిచేందుకు అన్ని రాజకీయ పార్టీలనూ ఒకే వేదికపైకి తీసుకొస్తామన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు, 17న సామూహిక సత్యాగ్రహం నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధితుల కోసం వేసిన కమిటీ ఉందో లేదో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేయాలన్నారు. ఏలూరులోని డిపాజిట్ ప్రొటెక్షన్ యాక్ట్‌పై ఉన్న స్పెషల్ కోర్టులో ఇతరత్రా ఏ కేసులూ విచారించకుండా కేవలం అగ్రిగోల్డు కేసులు మాత్రమే రోజువారీ విచారణ చేయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అగ్రిగోల్డు ఆస్తులను వేలం వేసేందుకు స్పెషల్ ఎస్ఐబిని, నిబద్ధత గల అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం బినామీ ఆస్తులను అమ్ముకుంటోందని, వాటి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి వాటన్నిటినీ సిఐడి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బివి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అగస్త్యన్ పాల్గొన్నారు.

'నారాయణ'లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక మాధవ నగర్‌లోని నారాయణ పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత, ఆర్ ఐ దుర్గాలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి సమాజ నిర్మానంలో భాగస్వాములుగా ఉన్నారని కొనియాడారు. సమాజంలో మహిళలకు ఉన్నత గౌరవం ఉందన్నారు. గౌరు చరిత చేతులు మీదుగా కేక్ కట్ చేసి మహిళా ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. మహిళ టీచర్స్‌కు క్రీడా పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, రెహానా, అరుణ, వైస్ ప్రిన్సిపల్, పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.



మహిళా దినోత్సవ కార్యరక్రమంలో మహిళా అధ్యాపకులు

నరసం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. స్థానిక పింగళి సూరన్న తెలుగు తోటలో జరిగిన ఈ సదస్సులో మొదట జ్యోతిబాయ్ పూలే కు, దుర్గాబాయి దేశముఖ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. కందనవోలు కవిత్రులంతా కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బిటి అనురాధ , తాటిచెర్ల విజయ దుర్గ హాజరయ్యారు. ఒక గృహిణిగా ఉద్యోగిగా రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలలో ఎదురవుతున్న పోటీలను తట్టుకొని మహిళ నిలవగలదని ఆమె ఈ సదస్సులో తెలిపారు. తానే అందుకు ఒక నిదర్శనం అని అన్నారు. సామాన్య గృహిణిగా ఉంటూ తాను ఎలా ఉన్నత స్థాయిలోకి వచ్చారో అనురాధ వివరించారు. మహిళ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోరాదని అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు నిరంతర శ్రమను చేయగల సత్తా మహిళకుందని తాటిచెర్ల విజయదుర్గ వివరించారు. ప్రధాని మోడీ నోట తన పేరు తాను రాసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గేయం వినబడటం తనకు లభించిన గొప్ప గౌరవమని కవయిత్రిగా తాను జాతీయస్థాయిలో బహుమతిని సంపాదించానని మహిళ సామాన్యంగా కనిపించే అసమానురాలు అని ఆమె తన విజయాన్ని గురించి వివరించారు. కావ్యం సుబ్బలక్ష్మి , దండెబోయిన పార్వతి దేవి రచనా పరంగానే కాక మహిళలు సామాజిక సేవలోనూ ముందుండాలని అదే లక్ష్యం కావాలని వెనుకబాటు తనం ఉన్నచోట తమ హస్తాన్ని అందించాలని మహిళ ఆ దిశలో ఆలోచించాలని అన్నారు. మహిళలంతా పురోగమిస్తే అదే దేశ పురోగతి అని కురాడి చంద్రశేఖర్ కల్కూరా అన్నారు. తమ శక్తి సామర్థ్యాలు మహిళలు గ్రహించాలని జెఎస్ఆర్ కె. శర్మ అన్నారు. జయహో మహిళ అంటూ సభలో హర్షద్వా నాల్లో జేజేలు మిన్నంటాయి. నరసం కార్యవర్గ మంతా విద్యార్థుల్లోకి వెళ్లి వాళ్లకు స్ఫూర్తినివ్వాలని తద్వారా స్వర్ణ భారత్ నిర్మాణంలో భాగమవుతామని తీర్మానం చేశారు. నరసం రాష్ట్ర పోటీల్లో గెలుపొందిన డాక్టర్ చంద్రమౌళిని, భవాని, లీలావతి సన్మానించారు.



సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ బిటి.అనురాధను సన్మానిస్తున్న నరసం నేతలు

జియోమైసూర్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి : రైతు సంఘము

ప్రజాశక్తి -తుగ్గలి : రైతులను నట్టేట ముంచే జియో మైసూర్ సర్వీసెస్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షులు శ్రీ రాములు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మా ట్లాడుతూ బంగారు నిక్షేపాలను వెలికి తీస్తామని, భూ ములను కొంటామని, లీజు లను సక్రమంగా ఇస్తామని ప్రగల్భాలు పలికిన కంపెనీ చేతులెత్తేయడంతో రైతులు కంపెనీ ఎదుట ఆందోళనకు దిగారన్నారు. కంపెనీ ప్రారంభ దిశలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, బంగారు నిక్షేపాలున్న చోట భూములను కొంటామని, అవసరమైన చోట భూములు లీజుకు తీసుకుంటామని, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పి స్తామని బహిరంగ సభలో చెప్పిన కంపెనీ ప్రస్తుతం అవేమీ పట్టించుకోక పోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. ఇటు సాగుకు నోచుకోక, అటు బ్యాంకుల్లో అప్పు లు తీసుకున్నామన్న కంపెనీ అగ్రిమెంట్లతో రైతులు సత మత మవుతున్నారని ఆం దోళన వ్యక్తం చేశారు. ఇప్ప టికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని చుట్టుపక్కన రైతులకు న్యాయం చేయాలని కోరారు.

తుగ్గలిలో మహిళల ప్రదర్శన

ప్రజాశక్తి తుగ్గలి

మండల కేంద్రమైన తుగ్గలి జొన్నగిరి తదితర గ్రామాలలో బుధవారము అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. తుగ్గలి లో వికలాంగుల, జ్యోతి మహిళా మండల సమాఖ్య మహిళల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. తుగ్గిలి ఎపిజిబి మేనేజర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలని ఆమె పొదుపు మహిళను కోరారు. అదేవిధంగా సీక్రెట్ కార్యాలయంలో వికలాంగులు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రాధాకృష్ణ, సిసి శేఖరు, ఆంజనేయులు, రవి, కరీంఆచారి,ఎమ్మెస్ అధ్యక్షురాలు చంద్రమ్మ, వికలాంగుల అధ్యక్షురాలు ప్రసన్న, సీక్రెట్ సంస్థ డైరెక్టర్ తిప్పయ్య పాల్గొన్నారు.



తుగ్గలిలో మహిళల ప్రదర్శన



నాగరాజుకు కేక్ తినిపిస్తున్న మేయర్ బివై.రామయ్య

బివైరామయ్యను కలిసిన నాగరాజు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

వైయస్ఆర్ సిపి బిసి విభాగం కర్నూలు , నంద్యాల జిల్లాల జోనల్ ఇంచార్జ్ గా నియమితులైన నాగరాజు వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు నగర మేయర్ బివై. రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసి నియామకానికి సహాకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి సినియర్ నాయకులు రాజవిష్ణువర్ధన్ రెడ్డి, కటారి సురేష్, ధనుంజయ ఆచారి, కోనేటి వెంకటేశ్వర్లు, జాన్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులు అమర్చిన బాంబు పేలి యువకుడు మృతి

ప్రజాశక్తి - చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా

పోలీసుల లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ ఐడి బాంబు పేలి యువకుడు దుర్మరణం చెందని ఘటన ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్రం కాంకేరు జిల్లాలో బుధవారం చోటు చేసుకుంది. కాంకేర్ జిల్లా ఎస్పి సులభ్ సింహ కథనం ప్రకారం.. కానా గ్రామ నివాసి వీరేష్ మండవి (28) హోలీ పండుగ సందర్భంగా స్నేహితులతో కలిసి సరదాగా గడుపుదామని బైక్‌పై పక్కనే ఉన్న మురుగం గ్రామానికి బయలుదేరారు. కొర్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని భైంసాగావ్ గ్రామ సమీపంలో బైకును నిలిపి మూత్ర విసర్జన కోసం రోడ్డు పక్కకు వెళ్లారు. పోలీసులను లక్ష్యంగా చేసి రోడ్డుపై మావోయిస్టులు అమర్చిన ఐడి ప్రెషర్ బాంబుకు యువకుడు కాలు తగలడంతో అది పేలింది. ఈ ఘటనలో వీరేష్ మండవి అక్కడికక్కడే మృతి చెందారు. వీరేష్ మృతదేహాన్ని జిల్లా కేంద్రానికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

మహిళా దినోత్సవ చిత్రమాలిక



కార్మికకర్షక భవన్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న రమీజాబీ



ప్రభుత్వ సిల్వర్‌జూబ్లీ కళాశాలలో మహిళా దినోత్సవం



టిడిపి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



ఆర్‌టిసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



రాయలసీమ విశ్వవిద్యాలయంలో మాట్లాడుతున్న విసి



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవం




బుట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



కార్మికకర్షక భవన్ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళా సంఘం నాయకులు





శిథిలావస్థలో గ్రామీణ పశు వైద్యశాల
పెచ్చులూడిన భవనం పై కప్ప

జ్వరమొచ్చింది..!

- వణికిస్తున్న వైరల్ ఫీవర్ - భయపడాల్సిన అవసరం లేదంటున్న వైద్యులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లా వాసులను వైరల్ జ్వరాలు వణికిస్తున్నాయి. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడేవారు ఎక్కువగా కనిపిస్తున్నారు. అయితే భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు..

కోవిడ్ పూర్తిగా తగ్గుముఖం పట్టి రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొన్న సమయంలో మళ్లీ చాలా మందికి జ్వరమొచ్చింది. ఎక్కడ చూసినా దగ్గు, జలుబు, జ్వరంతో బాధపడుతున్నారు. ఆస్పత్రుల్లో చేరే వారి సంఖ్య అంతగా లేకపోయినా జ్వరం లక్షణాలు ఎక్కువ రోజులు ఉంటుండటంతో బాధితులు కంగారు పడుతున్నారు. గతంలో కోవిడ్ సోకి కోలుకున్న వారిలోనూ కొంత మంది మళ్లీ అనారోగ్యం బారిన పడుతున్నారు. జ్వరం వచ్చిన కొందరిలో దగ్గు, జ్వరం, శ్వాస సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు జ్వర బాధితులతో దర్శనమిస్తున్నాయి. మరికొంత మంది ఇంటి వద్దే సొంత వైద్యం చేసుకుంటున్నారు. సాధారణ జ్వరాలే అయినప్పటికీ కార్పొరేట్ వైద్యులు కోవిడ్ లక్షణాలు కనపడుతున్నాయంటూ అవసరం లేకపోయినా ఆసుపత్రుల్లో అడ్మిట్ చేసుకుని ఖరీదైన పరీక్షలు చేస్తూ వారిని నిలువునా దోచుకుంటున్నారు. జ్వరం తగ్గినా కొంతమందిలో రెండు, మూడు వారాలకు పైగా పొడి దగ్గు, జలుబు తగ్గడం లేదు. దీనిని ఆసరాగా చేసుకుని మరి కొంతమంది వైద్యులు అవసరం లేకున్నా హైపవర్ యాంటి బయాటిక్‌ను ఇస్తూ రోగుల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతూ వారి జేబులకు చిల్లులు పెడుతున్నారు. గత రెండు వారాలుగా వివిధ ప్రాంతాల్లో జ్వరాలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతుండడం, ఇదే అదునుగా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీ కూడా అంతకు రెండింతలు పెరుగుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా సర్వేకు శ్రీకారం చుట్టింది. జ్వరాల బారిన పడే వారిలో అత్యధిక శాతం మందికి జ్వరం తగ్గినా జలుబు, దగ్గు వేధిస్తూనే ఉంది. 10 నుంచి 15 రోజుల వరకు దగ్గు తగ్గకపోతుండడం, రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉండడంతో కొంతమంది రోగులు ముందు జాగ్రత్త కోసం ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. వాస్తవానికి ఆసుపత్రుల్లో ఉండాల్సిన అవసరం లేదు. రోగుల భయాన్ని, జాగ్రత్తలను ప్రైవేటు ఆసుపత్రులు తమకు అనుకూలంగా మలచుకుని సొమ్ము చేసుకుంటున్నాయి. కోవిడ్ అన్నివర్గాల ప్రజలను భయపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోగా లక్షలాది మంది కోవిడ్ బారిన పడి ఆర్థికంగా చితికిపోయారు. మరి కొంతమంది మొదటి స్టేజీలోనే అనేక సందర్భాల్లో కోవిడ్ బారిన పడ్డారు. అటువంటి వారిలో ఎక్కువ మందికి జ్వరం వస్తే నీరసం, తదితర బలహీనతలు బయటపడుతున్నాయి. మరి కొంత మంది కోవిడ్ భయంతో ముందు జాగ్రత్త కోసం నేటికి మాస్కులు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది వైద్యులు కోవిడ్‌ను బూచీగా చూపించి సాధారణ జ్వరం వచ్చిన రోగులకు కూడా రకరకాల పరీక్షల పేరుతో వారిని మరింత భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు అవసరం లేకపోయినా హైపవర్ యాంటి బయాటిక్ మెడిసన్స్ ఇస్తూ రోగులను రెండు రకాలుగా దోచుకుంటున్నారు. ప్రస్తుతం ఫ్లూ కారణంగా జ్వరం వస్తోందని, వైద్యుని సంప్రదించి మందులు వాడితే సరిపోతుందని, భయపడాల్సిన పని లేదని వైద్యులు చెబుతున్నారు.

శిథిలావస్థలో పశు వైద్య శాల

- బీటలు వారిన గోడలు - పెచ్చులూడుతున్న పై కప్ప
- బిక్కు బిక్కుమంటూ సిబ్బంది విధులు - పట్టించుకోని ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం బిల్లాలాపురం గ్రామంలోని పశు వైద్యశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. భవనం పై కప్ప పెచ్చులూడి పడుతున్నాయి. భవనంలో ఎప్పుడు ఏది ఊడి పడుతుందో.. ఏం జరుగుతుందో తెలియక సిబ్బంది భయం నీడలో బిక్కు బిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.

బిళ్లాలపురం గ్రామంలోని పశు వైద్యశాల 43 సంవత్సరాల క్రితం 1980 నవంబర్ 28వ తేదీ ఆనాటి గ్రామ సర్పంచ్, పెద్దలు కలిసి నిర్మించారు. అప్పటి శాసన సభ్యులు బొజ్జ వెంకట రామిరెడ్డి పశు వైద్యశాలను ప్రారంభించారు. ప్రస్తుతం భవనం పూర్తిగా శిథిలావస్థ దశకు చేరుకుంది. పై కప్పు పూర్తిగా శిథిలావస్థకు చేరి ఇనుప ఊసలు బయటకు దర్శనమిస్తున్నాయి. సిబ్బంది విధుల్లో నిమగ్నమైనప్పుడు ప్రమాదం చోటుచేసుకునే అవకాశముంది. అప్పుడప్పుడు పై కప్పు నుండి పెచ్చులూడి సిబ్బంది తలపై పడి గాయాలయిన సంఘటనలూ ఉన్నాయి. వర్షాకాలం వచ్చిందంటే పై కప్పు నుండి వర్షపు నీరు కారుతూ ఉంటుంది. దీంతో భవనం ఎప్పుడు కూలుతుందోనని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో సిబ్బంది విధులు నిర్వర్తించ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సర్పంచి, అధికారులు, పాలకులు పట్టించు కోవడం లేదని పశు పోషకులు వాపోతున్నారు. కొత్త భనన నిర్మాణం కోసం ఎన్నో సార్లు నివేదికలు పంపించామని సిబ్బంది చెబుతున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడని పరిస్థితి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాలను అభివృద్ధి చెయ్యాలని, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, పాల కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి సేవలు అందించాలనే ముఖ్యమంత్రి ఆశయం నంద్యాల పట్టణానికి అతి సమీపంలో వున్న బిళ్లాలాపురంలో కనీసం సచివాలయం కూడా పూర్తి కాని పరిస్థితి ఉంది. సచివాలయం సిబ్బంది పది మంది పైగా రెండు ఇరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులతో విధులు నిర్వహిస్తున్న దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామంలో నూతన పశు వైద్యశాలను, సచివాలయం, హెల్త్ సెంటర్, పాల కేంద్రం నిర్మించి సేవలు అందించాలని గ్రామస్తులు, పశు పోషకులు, రైతులు కోరుతున్నారు.

కనిపించిన పులి

ప్రజాశక్తి-కొత్తపల్లి

పులి కూనల తల్లి కనిపించింది. బుధవారం సాయంత్రం నల్లమల్ల అటవీ ప్రాంతం నుంచి అచ్చిరెడ్డికుంట మీదుగా ప్రధాన రహదారిపైకి వచ్చింది. ఆ సమయంలో ములసమడుగు గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు పులిని చూశారు. పులి వారిని చూసి మళ్లీ అడవిలోకి వెళ్లిపోయింది. ఈ సమాచారాన్ని వారు ఫారెస్టు అధికారులు తెలిపారు. శ్రీశైలం అటవీ శాఖ ఫీల్డ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆత్మకూర్ డిఎఫ్ఒ అలెన్ చాంగ్ టేరన్‌తో కలిసి పులి జాడ కోసం అన్వేషించారు. అచ్చిరెడ్డి కుంట పరిసరాల్లో పులి పాదముద్రలను గుర్తించారు. పులి ఆచూకీ కోసం ఫారెస్ట్ అధికారుల బృందం నల్లమల్ల అడవిలో గాలిస్తుంది. పులి ఏ క్షణంలోనైనా గ్రామంలోకి వస్తుందని ముసలమడుగు, చిన్నగుమ్మడాపురం, పెద్ద గుమ్మడాపురం గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.



గుర్తించిన పులి ముద్ర

ఆహారాన్ని తింటున్న పులి కూనలు

ఆత్మకూర్ : తల్లి నుంచి తప్పిపోయిన నాలుగు పులి కూనలకు పాలు, చికెన్ లివర్‌ను ఆహారంగా ఇచ్చినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పులి పిల్లలు దొరికిన చోటు నుంచి ఒక కిలోమీటర్ దూరంలో పులి అడుగులు కనబడ్డాయని, అ అడుగులు మగపులివా లేక ఆడపులివా అని తెలిసిన తరువాత తగు చర్యలు చేపడుతామని డిప్యూటీ డైరక్టర్ విఘ్నేష్ అపావు తెలిపారు. పెద్దపులి జాడ కోసం సుమారు 250 నుంచి 300 మంది సిబ్బంది అన్వేషిస్తున్నారని చెప్పారు. పులి కూనలు ప్రత్యేక వైద్యులు, నిపుణుల పర్యవేక్షణలో సురక్షితంగా ఉన్నాయని, శ్రీ వెంకటేశ్వర జూపార్క్‌లోని ప్రత్యేక వైద్యులు తోషిబా సింగ్ సంరక్షిస్తున్నట్లు తెలిపారు.



పులి ముద్రలను చూస్తున్న ఎఫ్‌డి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్


మహిళలందరూ పట్టుదలతో అన్ని రంగాలలో విజయాలు సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వైఎస్సార్ సెంటనరీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీ తన జీవితం మొత్తం తనకోసం. తన చుట్టూ ఉన్న వారి కోసం నిరంతరం ఆలోచించే నిస్వార్థపరురారులని అన్నారు. స్త్రీలు ప్రేమకు, అభిమానానికి, త్యాగాలకు ఆదర్శనీయులన్నారు. భూమి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో స్త్రీలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు ఎన్నో విజయాలు సాధిస్తుస్తూ దేశ అధ్యక్షుల నుంచి కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంపీలు, ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు, జడ్జీలు, డాక్టర్స్, లాయర్స్, బ్యాంకర్స్, టీచర్స్, సైంటిస్టులు తదితర రంగాలలో ముందున్నారన్నారు. జిల్లా జడ్జి అర్చన మాట్లాడుతూ సమాజంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. అడిషనల్ ఎస్పీ రమణ మాట్లాడుతూ మహిళలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఐసిడిఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ పద్మజ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలందరికీ సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరమన్నారు. అనంతరం ఆటల పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేసారు. కార్యక్రమంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడి లీలావతి, డీఈవో అనురాధ, కమాండ్ కంట్రోల్ రూమ్ సూపరింటెండెంట్ నాగమణి, మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. అలాగే ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్ గ్యారేజ్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారి టి. శ్రీనివాసులు, గడివేముల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, నంద్యాల న్యూరాలజి డాక్టర్ ఏ.సునీత పాల్గొన్నారు. అలాగే స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, దళిత సంఘాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు.

మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా ఎదగాలి : శిల్పా మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా ఎదగాలని శిల్పా మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ నాగిని రవి సింగారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నంద్యాల పట్టణంలోని భాష్యం పబ్లిక్ స్కూల్, చైతన్య కళాభారతి స్వచ్ఛంద సంస్థ, పరివర్తన లైఫ్ సెంటర్ సంస్థలలో జరిగిన పలు కార్యక్రమాల్లో శిల్పా మహిళా సహకార బ్యాంక్ చైర్ పర్సన్ పాల్గొని మహిళ దినోత్సవం విశిష్టత, మహిళల అభ్యున్నతి, మహిళా సాధికారత తదితర అంశాలపై వివరించారు. **నంద్యాల :** విద్య, ఉద్యోగ, వ్యవసాయ, వాణిజ్య, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళల ప్రగతి దేశాభ్యుదయానికి దోహద పడుతుందని విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో సాయిబాబా నగర్‌లోని శ్రీశైల పబ్లిక్ స్కూల్‌లో 'మహిళా వికాసం - సమాజ ప్రగతి' అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు శిల్పా మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ శిల్పా నాగిని రెడ్డి అధ్యక్షత వహించారు. శాస్త్రవేత్త వెంకట రమణమ్మ, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సునీత, శ్రీశైల పబ్లిక్ స్కూల్ హెచ్ఎం విజయ రాణి, కోటేశ్వర సుజాత, మాతృభాష పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ దీవి హయగ్రీవాచారి తదితరులు పాల్గొని ప్రసంగించారు. కవులు నీలకంఠమాచారి, మహబూబ్ బాషా ,రఫీ శేష ఫణి మహిళా ఔన్నత్యంపై కవితలు వినిపించారు. ముఖ్య అతిథులను, మహిళా ప్రతినిధులను, చిరు ధాన్యాలు పండించడంలో విశేష కృషి చేసిన మహిళా రైతు ఎస్. దేవిని, నంది రైతు సమాఖ్య నాయకులు కృష్ణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఓబుళపతి తదితరులు ఘనంగా సత్కరించారు. శ్రీశైలపబ్లిక్ స్కూల్ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. **సంజామల :** మండలంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని

(మిగతా 6లో..)



జడ్జి అర్చనను సన్మానిస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ తదితరులు



పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

బలిజలు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బలిజలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని బలిజ సత్రం అధ్యక్షులు శెట్టి విజయకుమార్ అన్నారు. బుధవారం అహెూబిలంలో బలిజ పాత అన్నసత్రం దగ్గర సత్రం అధ్యక్షుడు శెట్టి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దక్షిణ భారత దేశ కాపు, బలిజ సంఘం కన్వీనర్ దాసరి రాము, శెట్టి విజయ్ కుమార్‌లు మాట్లాడారు. బలిజల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అహెూబిలంలో కాపు, బలిజ కులాల కోసం ఒక కళ్యాణ మండపం నిర్మించుటకు, బలిజ అన్న సత్రంలో నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహించుటకు సంఘంలోని పెద్దలందరి సహాయ సహకారాలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. బలిజ సంఘంలోని పేదల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బలిజ కుల యువకులు విద్య, ఉపాధి రంగాల్లో బాగా రాణించాలన్నారు. భవిష్యత్తులో కాపు, బలిజ కులాల అభివద్ధి జరగాలంటే కచ్చితంగా రిజర్వేషన్ కావాలని, వాటిపై భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా పెద్దలందరితో చర్చించి గట్టిగా గళం వినిపించి పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అన్న సత్రం ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు, పత్తి సత్యనారాయణ, మైలేరి మల్లయ్య, పత్తి సూర్యనారాయణ, కొట్కూరు తిరుపాలు, కృష్ణ, ఆళ్లనాగ శ్రీనివాసులు, శిల్ల శ్రీను, గంతి శీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి సెపక్ తక్రా క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

రాష్ట్రస్థాయి పోటీలకు సెపక్ తక్రా క్రీడాకారులు ఎంపికయ్యారు. పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి సెపక్ తక్రా ఎంపిక పోటీలు బుధవారం జరిగాయి. ఈ పోటీలను జిల్లా సెపక్ తక్రా చైర్మన్ నరసింహారెడ్డి ప్రారంభించారు. జిల్లా నుంచి 50 మంది క్రీడాకారులు పాల్గొనగా పది మందిని ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వీరు నందికొట్కూరు నవనంది హైస్కూల్ క్రీడా మైదానంలో జరగబోయే పోటీలలో పాల్గొంటారు. కార్యక్రమంలో సెపక్ తక్రా జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విష్ణువర్ధన్ రెడ్డి, రుషికేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, దేవేంద్ర, ప్రతాప్, శ్రీనివాసరెడ్డి, నరసింహుడు, మౌలాలి, రవి, మనోహర్, దాదా పీర్, సుబ్బయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల

ప్రజాశక్తి - నంద్యాల

మహిళలకు అన్నింటా సమాన అవకాశాలు కావాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టి.నరసింహ్మయ్య భవనంలో ఐద్వా ఆధ్వర్యంలో 'మహిళా హక్కులు-మహిళల రక్షణ' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రమ దోపిడీ వ్యతిరేకంగా, ముక్కలైన జీవితం కోసం, ఓటు హక్కు కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందన్నారు. మహిళలు వారి హక్కులు సాధించుకోవడంలో వెనుక ఉన్నారన్నారు. ప్రతి చోటా మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు, వివక్ష, హింస పెరిగిపోతుందని చెప్పారు. ఉపాధిలో 27.7 శాతం మాత్రమే మహిళలు ఉంటున్నారని, పని ప్రదేశాల్లో యజమానులతోటి కార్మికులపైన వేధింపులు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నా యని తెలిపారు. తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటూ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాల్లో యాంత్రీకరణ వల్ల పనులు లేక ఉపాధి పనులు ఎక్కువ రోజులు పెట్టకపోవడం వల్ల సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి ప్రమాదాల్లో చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం మద్యం అమ్మకాలను ప్రోత్సహించడం వల్ల భర్తలు మద్యానికి బానిసలై కుటుంబాలు చిన్నాభిన్నమవుతూ, మహిళలపై దాడులు పెరుగుతున్నాయని చెప్పారు. బాల్య వివాహాలు పెరుగుతున్నాయని తెలిపారు. పార్లమెంటులో, రాజ్యసభలో మహిళలకు సమభాగస్వామ్యం కల్పించాలన్నారు. కనీసం 33 శాతం రిజర్వేషన్‌కు పోరాడుతున్నా పురుషాధిక్యత పార్టీలు చట్టరూపం కాకుండా అడ్డుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో మహిళలు ఈ నైపుణ్యాలకు చాలా దూరంగా ఉన్నారని, ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, లింగ సమానత్వంకు ఐద్వా పోరాడుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు, పట్టణ అధ్యక్షులు డి. లక్ష్మణ్, ఐద్వా కార్యకర్తలు, మహిళలు షమీం, సుభద్ర, లలిత, ప్రేమ జ్యోతి, ఆశాజ్యోతి, ప్రశాంతి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి.నిర్మల

దిగువలో గరుడోత్సవంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

- ఉత్సవమూర్తులకు ప్రత్యేక తిరుమంజనం
- నిత్య ఉత్సవమూర్తికి చక్రవారి తీర్థ స్నానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రం దిగువ అహోబిలంలో బుధవారం రాత్రి జరిగిన గరుడోత్సవంతో లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఉత్సవ మూర్తి ప్రహ్లాద వరద స్వామిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో ఆశీనులు చేసి అహోబిల మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా అహెూబిల మఠం చేరుకున్న స్వామి కొలువుదీరిన పల్లకికి పీఠాధిపతి స్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోనేరు వద్ద ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించారు. సుదర్శన మూర్తి, నిత్య ఉత్సవమూర్తిలకు కోనేరులో చక్రవారి తీర్థ స్నానం చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు ద్వాదశరాధనం, పుష్పయాగం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. రాత్రి ప్రహ్లాద వరద స్వామిని గరుడ వాహనంపై ఆశీనులు చేసి అహెూబిల మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంలో చెంచులు చేస్తున్న నృత్యాలు, విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. గరుడోత్సవ కార్యక్రమానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. చివరగా ధ్వజ అవరోహణంతో బ్రహ్మో త్సవాలు ముగిశాయి. ఎగువ అహెూబిలంలో గరుడోత్సవ కార్యక్రమం బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగింది..

నేటి నుండి తెప్పోత్సవాలు : గత నెల 25 నుండి ప్రారంభమైన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం రాత్రి గరుడోత్సవంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాలలో అలసిపోయిన స్వామి, అమ్మవార్లను సేద తీరేందుకు మూడు రోజుల పాటు ఆలయ సమీపంలో ఉన్న కోనేరులో తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. స్వామి, అమ్మవార్లను 9, 10, 11వ తేదీలలో కోనేరులో విహరింపచేస్తారు.



గరుడోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా పెద్దమ్మ జాతర

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బిసి, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి

ప్రజాశక్తి బనగానపల్లె

మండలంలోని టంగుటూరు గ్రామంలో పెద్దమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి పరిశీలకులు బాజీ చౌదరి, యువ నాయకులు కాత్రేడ్డి మల్లికార్జున రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. అలాగే వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డికి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సురేష్ కుమార్ రెడ్డి, పెద్ద శివారెడ్డి ,హనుమంత రెడ్డి, ఎంపిటిసి మహానంద రెడ్డి, డి.హుసేని, డి.సుబ్బలక్ష్మి రెడ్డి, కైపా ప్రతాప్ రెడ్డి, అప్పలాపురం హరీష్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దమ్మ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి



పెద్దమ్మ విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఎపిలో పారిశ్రామిక విప్లవానికి నాంది

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి సిఎం జగన్మోహన్ రెడ్డి నాంది పలికారని, దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఎపి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో ఉన్న వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్మోహన్ రెడ్డి దేశంలోని దిగ్గజ కంపెనీలతో విశాఖలో ఏర్పాటు చేసిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ద్వారా 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. చంద్రబాబు సూట్ కేస్ కంపెనీలు, బోగస్ కంపెనీల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అపద్దాలు చెబితే ఆయన తనయుడు బుర్రలేకుండా మోకాళ్లలో తెలివితో ఏదో తెలిసినట్లు నటిస్తారని విమర్శించారు. జగన్మోహన్రెడ్డిపై ఎన్ని పార్టీలు ఏకమైనా ఎవరూ ఏమీ చేసుకోలేరని, తిరిగి అధికారంలోకి వచ్చేది వైసిపి అని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలు ఈనెలాఖరులోగా చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. సమావేశంలో వైసిపీ నాయకులు శిల్పాభువనేశ్వరరెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, దేశువెంకటరామిరెడ్డి, వ్యవసాయ కమిటీ చైర్మన్ మహానంది శర్వారెడ్డి, నగ భూపాల్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు త్రోబాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

జాతీయస్థాయి పోటీలకు సబ్ జూనియర్ త్రో బాల్ జట్టు ఎంపికైంది.. పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సబ్ జూనియర్ త్రోబాల్ సెలక్షన్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను డాక్టర్ నాగస్వరం నరసింహం, సెపక్ తక్రా చైర్మన్ నరసింహారెడ్డిలు ప్రారంభించారు. ఈ పోటీలకు దాదాపు 100 మంది పాల్గొన్నారు.. ఎంపికైన సబ్ జూనియర్ త్రో బాల్ జట్టు ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిలాయిలో జరిగే 30వ జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటిలలో పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగేంద్ర, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, దాదా పీర్, దేవేంద్రుడు, ప్రతాప్, మౌలాలి, బాబు, శ్రీను, రవి, సుబ్బయ్య, మాబాష తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆత్మహత్య

ప్రజాశక్తి - వెలుగోడు


మృతి చెందిన రాజేశ్వరి

మండలంలోని బోయచేంవుల గ్రామానికి చెందిన రాజేశ్వరి (23) ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వెలుగోడు ఎస్సై జగన్మోహన్ బుధవారం తెలిపారు. రాజేశ్వరి మృతికి గల కారణం హెచ్ ఐ వి నిర్ధారణ కావడంతో ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్ నందు ట్రీట్మెంట్ తీసు కొన్నను నయం కాక పోవడం వలన మంగళవారం ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయిందని తెలిపారు. తహశీల్దార్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారని తెలిపారు. రాజేశ్వరి బంధువుల దగ్గర ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించడం జరిగిందన్నారు.


మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

సంక్షేమ వసతి గృహాలకు సన్న బియ్యం అందించాలి : పిడిఎస్‌యు

ప్రజాశక్తి - నందికొట్కూరు

సంక్షేమ వసతి గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అందించాలని పిడిఎస్‌యు నాయకులు అన్నారు. బుధవారం మండలంలో ని బ్రాహ్మణ కొట్కూరు ప్రభుత్వ బీసీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని పిడిఎస్‌యు బృందం సందర్శించింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పి.మద్దిస్వామి మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి రాకముందు విద్యార్థులకు సన్న బియ్యం సప్లై చేస్తామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల గురించి మరిచిపోయారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యాన్ని సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాము, ఈశ్వర్, బిట్టు, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మృతి చెందిన బర్రె

విష గుళికలు తిని గేదె మృతి

- మరొక గేదెకు అస్వస్థత

ప్రజాశక్తి - చాగలమర్రి

మండల కేంద్రమైన చాగలమర్రిలోని పాత బస్టాండ్ వీధికి,పసుపుల శ్రీనివాసులు చెందిన బర్రె విష గులిగిల ఆహారం తిని ఒకటి మృతి చెందగా మరొకటి తీవ్రస్వస్థకు గురి అయింది. పశువుల యజమాని శ్రీనివాసులు వివరాల మేరకు బుధవారం ఉదయం మేత మేషందుకు వెళ్లి అడ్డవాగు సమీపంలోని పొలంలో తెగుళ్ల నివారణ కోసం వాడిన విషపు గుళికలు వేసిన మొక్కజొన్న పంటను తిని పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందగా మరో గేదే తీవ్ర అస్వస్థతకు గురైంది. పశువు యజమాని సుమారు రూ.1,50,000 వరకు నష్టం వాటిలినట్లు బాధితులు తెలిపారు. అస్వస్థకు గురైన పశువుకు చికిత్సలు చేసి ప్రాణాపాయం నుండి కాపాడారు. పశువుల బీమాను వర్తింప చేసి ఆదుకోవాలని బాధితులు కోరారు.


ఎద్దుకు టీకా వేస్తున్న పశు వైద్యులు

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని ఇస్కాల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు బుధవారం వేశారు. పశువైద్యాధికారి భాస్కర్ మాట్లాడుతూ 100 ఎద్దులు, 140 గేదెలు, 70 దూడలకు ఉచిత టీకాలు వేయడం జరిగిందన్నారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. పశువుల్లో వచ్చు వ్యాధి లక్షణాలను ఆయన రైతులకు తెలియపరిచారు తీవ్రమైన జ్వరము మరియు నీరసము కొద్దిపాటి ఎండకు పశువులు తట్టుకోలేకపోవడం ఎద్దుల్లో పని సామర్థ్యం తగ్గడం దూడల్లో మరణాలు సంభవించడం వంటివి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విఎల్ఓ తిరుపతమ్మ, ఏహెచ్ఏ మనీష్, ప్రసన్న రాజ్, లోకేష్, శ్రీకాంత్ ప్రవీణ్, రాఘవేంద్ర, రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రుద్రవరం


మృతి చెందిన మోహన్

మండలంలోని నరసాపురం అహోబిలం ప్రధాన రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామస్తులు వివరాల మేరకు.. కడప జిల్లా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మోహన్ (42), మధు మోటార్ సైకిల్‌పై అహోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వెళ్లి తిరిగి స్వగ్రామం బయలుదేరారు. అలాగే నరసాపురం గ్రామానికి చెందిన ఆది కేశవ్, అల్లా బకాస్ మోటారు సైకిల్‌పై బ్రహ్మోత్సవాలు తిలకించడానికి అహోబిలం వస్తుండగా బాలస్వామి బావిమెట్ట సమీపంలోకి రాగానే ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో మోహన్ (42) అక్కడికక్కడే మృతి చెందాడు. ఆది కేశవ్, మధు, అల్లా ప్రకాష్‌లకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నిరంజన్ రెడ్డి స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించండి

- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సూచించారు. బుధవారం బేతంచర్లలోని ఆయన స్వగృహం నందు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటర్లైన ఎంపిటీసీ, కౌన్సిలర్, జడ్పిటిసిలతో పశ్చిమ రాయలసీమ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ 2014 నుండి వైసిపి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయడం వల్లే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లోనూ అందరి కృషితో అధికస్థానాలను కైవాసం చేసుకోవడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోను అదే కృషితో పనిచేసే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. స్థానిక సంస్థలకు చెందిన ఎంపిటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ సభ్యులు డాక్టర్ మధుసూదన్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బేతంచర్ల మండలం ఎంపిపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైస్ ఎంపిపీ రంగస్వామి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, గునీ నాగరాజు, మూర్తిజావలి, ఖాజా హుస్సేన్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

వైసిపి నాయకుడు దస్తగిరి రెడ్డి మృతి

- కాశీకి వెళుతుండగా గుండెపోటు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన మండల వైసీపీ నాయకుడు గంగుల కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన అన్నపురెడ్డి దస్తగిరి రెడ్డి (69) కాశి తీర్థయాత్రలకు వెళ్తూ రైలులోనే గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈయన తన సోదరులు అన్నపురెడ్డి జగదీశ్వర్ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, మరి కొంతమంది బంధువులతో కలిసి కాశి తీర్థయాత్రలు వెళుతూ మంగళవారం రాత్రి కడపలో రైలు ఎక్కారు. గుంతకల్లు వచ్చేసరికి దస్తగిరి రెడ్డికి తీవ్ర గుండె నొప్పి వచ్చి రైలులోనే ప్రాణాలు వదిలినట్లు ఆయన సోదరులు వివరించారు. విషయం తెలుసుకున్న మండలి విప్ ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు గ్రామానికి చేరుకొని భౌతికాయం పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబీకులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ దస్తగిరి రెడ్డి తమ కుటుంబానికి, ఎంతో సన్నిహితుడని ఆయన మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,మండల అధ్యక్షుడు వీరభద్రుడు, ఎంపీటీసీ సభ్యులు సీనియర్ నాయకులు పత్తి నారాయణ, లక్ష్మిరెడ్డి, ప్రముఖ న్యాయవాది అశ్వర్థరెడ్డి, వైసిపి నాయకులు ఈదుల దస్తగిరి రెడ్డి, స్వామి రెడ్డి, పెద్ద రాముడు, వెలుగోటి వెంకట్రాంరెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, ముల్లా ఖాదర్ బాష, కొండయ్య,మనోహర్ రెడ్డి మృతుడి సోదరులు జమాల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తులసీశ్వర్ రెడ్డి, దస్తగిరి రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మృతదేహం వద్ద సంతాపం తెలుపుతున్న మండలి విప్, ఎమ్మెల్యే



జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా జడ్జి, ఆర్జెడి చేతుల మీదుగా బెస్ట్ అవార్డు ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న అంగన్వాడీ టీచర్ చంద్రకళ

ఉత్తమ అంగన్వాడీ టీచర్ అవార్డు అందుకున్న చంద్రకళ

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని 17-అంగన్వాడి కేంద్రం టీచర్ చంద్రకళ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా జడ్జి అర్చన, ఆర్జెడి పద్మజా, జిల్లా ప్రాజెక్టు అధికారిని చేతుల మీదుగా ఉత్తమ అంగన్వాడి టీచర్ అవార్డును ప్రశంసపతాన్ని అందుకుంది. బుధవారం కలెక్టర్ ప్రాంగణంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ప్రాజెక్టు పరిధిలో బెస్ట్ అంగన్వాడి సూపర్వైజర్‌గా దస్తగిరమ్మ, బెస్ట్ అంగన్వాడీ టీచర్‌గా చంద్రకళ, అంగన్వాడి ఆయాగా మరొకరికి దక్కడం హర్షణీయమని ఆళ్లగడ్డ ప్రాజెక్టు సిడిపిఓ తేజశ్వణి అన్నారు. బెస్ట్ అంగన్వాడి టీచర్‌గా అందుకున్న చంద్రకళకు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు, పలువురు అభినందించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


బిసి ఇందిరాను సన్మానిస్తున్న మహిళలు


కమిషనర్, ప్యానల్ న్యాయవాదికి కేక్ తినిపిస్తున్న దృశ్యం


సదస్సులో మాట్లాడుతున్న శిల్పా నాగినిరెడ్డి


ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

(5వ పేజీ తరువాయి...)

అంగన్వాడీ టీచర్లు, పొదుపు సంఘాల మహిళలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు. **నంద్యాల అర్బన్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ టిడిపి నంద్యాల ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. **సిరివెళ్ల :** శిరివెళ్లలోని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ కె.దివ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమ తులను అందజేశారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ కృష్ణమోహన్ రెడ్డి, పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్లు అమినాభి, లక్ష్మీదేవి, ఆరోగ్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు. **రుద్రవరం :** స్థానిక వెలుగు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల హక్కులు-చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ప్యానల్ లాయర్ పి సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది శివప్రసాద్ రావు, రమణయ్య, తిరుపాల్ రెడ్డి, మహిళా న్యాయవాది గాజుల చందన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ మహిళా సర్పంచులు కొల్లం లక్ష్మీదేవి, లక్ష్మీ నరసమ్మలను ఘనంగా సన్మానించారు. వెలుగు సిసి దేవాన ందం, పొదుపు మహిళలు పాల్గొన్నారు. **పాణ్యం :** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎపిఎం ప్రసాద్ ఆధ్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎన్.సరళమ్మ అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు. గ్రామైక్య సంఘాల లీడర్లు, వివోఏలందరికీ నిర్వహించిన ఆటల పోటీలు, ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సిసిలు రఘురాం, పుల్లన్న పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : మాజీ ఎమ్మెల్యే బిసి దంపతులు

బనగానపల్లె : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి, ఆయన సతీమణి, థాయ్ బాక్సింగ్ రాష్ట్ర చైర్మన్ బిసి ఇందిరా పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో బిసి ఇందిరా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిసి ఇందిరాను మహిళలు ఘనంగా సన్మానించారు. మహిళలకు ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బిసి ఇందిరా బహుమతులను అందజేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : ప్యానల్ న్యాయవాది

ఆళ్లగడ్డ : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ప్యానల్ న్యాయవాది షాహినా బేగం అన్నారు.. పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా జడ్జి వాసు ఉత్తర్వుల మేరకు చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా షాహినా బేగం పోక్సో చట్టం, దిశా చట్టం, సిఆర్‌పిసి భరణం గురించి వివరించారు. కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. ప్యానెల్ న్యాయవాది మోహన్, మెప్మా కార్యదర్శులు లక్ష్మి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- జూనియర్ సివిల్ జడ్జి పిజె తేజ సాయి

ఆత్మకూర్ : గిరిజన మహిళలు అన్ని రంగాల్లో సాధించే దిశగా పయనించాలని ఆత్మకూర్ జూనియర్ సివిల్ జడ్జి బీజే తేజ సాయి అన్నారు. బుధవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గిరిజన మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి బీజే తేజ సాయి మాట్లాడుతూ ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ ఈ సదస్సుకు ప్రముఖ న్యాయవాదులు అడిగా రంగస్వామి, ఐకెపి వెలుగు కోఆర్డినేటర్ యూసుఫ్, తదితరులు హాజరయ్యారు.

సమిష్టి కృషితో మహిళా సాధికారత సాధ్యం : ఎస్‌టియు

ప్యాపిలి : సమిష్టి కృషితో మహిళా సాధికారత సాధ్యం అని ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్, తొగట సురేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో చిన్నపరెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీనే అన్నారు. ఈ సందర్భంగా ఆరుగురు మహిళా ఉపాధ్యాయులను పూలమాల, శాలువా, మెమొంటోలతో ఒక లంచ్ బాక్స్ బహుకరించి సన్మానించారు. ప్రతీ సంవత్సరం మహిళా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సన్మానిస్తున్న ఎస్‌టియు ప్యాపిలి మండల శాఖ వారికి సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీ మస్తాన్ వలి, విజయ్ కుమార్ రెడ్డి, సన్మాన గ్రహీతలు సుశీలమ్మ, ఉసేనమ్మ, జీవిత, ఇందిరమ్మ, రోషిణీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి పిజె తేజ సాయి

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం

డోన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో 16 మంది మహిళలకు ఘన సన్మానం చేపట్టినట్లు ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ శాంతి పేర్కొన్నారు. బుధవారం ఉత్తమ మహిళా అవార్డు గ్రహీత లు జయ శారద,నెట్టికంతమ్మ,మౌనిక,లక్ష్మి,ఆర్టీసీ కండక్టర్లు ఎంవిల్ దేవి,వైవిల్ దేవి,లీలావతి,వనిత, వరలక్ష్మిలను ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా చైర్మన్ సుమిత్ర,ఇన్నర్ వీల్ క్లబ్ వ్యవస్థాపకురాలు రాజా సుజాత, ఇన్నర్ విల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ శాంతిలు పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం లక్ష్మి,శారద, నందిపల్లి నారాయణలు అందించారు. ఈ సందర్భంగా ఇన్నర్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఏ శాంతి మాట్లాడారు.

చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలి : ఐఎఫ్టియు

శ్రీశైలం ప్రాజెక్టు : దేశంలో మహిళలకు చటసభల్లో సముచిత స్థానం కల్పించాలని ఐఎఫ్టియు నాయకులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుండిపెంటలోని ఆటోనగర్ నందు బుధవారం ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్యాలయము నందు సావిత్రి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వై. ఆశీర్వాదం మాట్లాడుతూ దేశంలో స్త్రీలపై సమాజం పట్ల అవలంబిస్తున్న విధానం బాధాకరమన్నారు. ఆధునిక యుగంలో మహిళలపై రోజురోజుకు జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకునే ప్రభుత్వాలు కూడా వివక్షత చూపుతున్నాయని ఆరోపించారు. మహిళలు ఇకనైనా మేలుకొని పీడిత శ్రామిక మహిళలంతా ఒక తాటిపై ఏకం కావలసిన అవసరము ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఆటో మొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, బాబు, రాము, షేక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలే సమాజ అభివృద్ధికి మూలం

- బేతంచెర్ల స్టేట్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు

బేతంచెర్ల : మహిళలే సమాజ అభివృద్ధికి మూలం అని బేతంచెర్ల స్టేట్ బ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ మేనేజర్ నికిత అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్‌బిఐ కార్యాల యంలో అసిస్టెంట్ మేనేజర్ నికిత ఆధ్వర్యంలో బ్యాంకు కస్టమర్లు, విలేజ్ బుక్ ఆర్గనైజర్లు తదితరులు కలిసి సంబరాలు జరుపుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్లు నాగేశ్వరరావు, నికిత మాట్లాడారు. బేతంచర్ల అమ్మవారి శాలలో మహిళలకు వాసవి క్లబ్ అధ్యక్షుడు సూర్య బల్లాని సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మహిళలకు మ్యూజికల్ చైర్ పైతర పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. వివోఏ ఫాతిమాభి, నాగరాజమ్మ, ప్రసన్న లక్ష్మి, భారతి, జయమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

కష్టపడితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

యువత కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఇటీవల విడుదలైన పోలీస్ ఫలితాలలో ఈవెంట్స్‌కు అర్హత సాధించిన అళ్లగడ్డ పట్టణానికి చెందిన విల్సన్ టార్గెట్ ఫిట్నెస్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకున్న 35 మంది యువకులు మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డిని, ఆయన సతీమణి థాయ్ బాక్సింగ్ రాష్ట్ర చైర్మన్ బిసి ఇందిరాలను కలిశారు. వారందరికీ బిసి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈవెంట్స్ కోసం షూలను అందజేశారు. కోచ్‌కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం టార్గెట్ ఫిట్నెస్ కోచింగ్ సెంటర్ వారు బిసి జనార్దన్ రెడ్డి దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా బిసి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మీలో ప్రతి ఒక్కరూ రాబోయే ఈవెంట్స్‌లో విజయం సాధించి ఉద్యోగం సాధించాలన్నారు. కృషి, పట్టుదలతోనే ముందుకు వెళ్లాలని తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, కోచింగ్ సెంటర్‌కు తనవంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. అనంతరం కోచ్ విల్సన్‌ను అభినందించారు.


పోలీస్ సెలక్షన్లకు ఎంపికైన యువకులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

ప్రజా సమస్యలపై పోరాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజు, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు ఏ. రణధీర్, సిఐటియు పట్టణ కార్యదర్శి డి.రామ్ నాయక్‌లు కోరారు. బుధవారం పట్టణంలోని రాజా వీధి, ఏబీఎం పాలెం, ఎస్ పి జి పాలెం, కొత్తపేట, స్వరాజ్ నగర్, వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, న్యాయవాది అంకిరాజు, మహిళా సంఘం నాయకురాలు శివమ్మ, వృతిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రచార నిర్వహించారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని శ్రీశైలం మండలంలోని లింగాల గట్టు గ్రామంలో సిఐటియు నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్న మారెన్న, మండల అధ్యక్షులు దర్శనం నాగరాజు, సహాయ కార్యదర్శి మల్లికార్జున ప్రచారం నిర్వహించారు. **నందికొట్కూరు :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని మునిసిపాలిటీలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బసిరెడ్డి, సాయిరాం కళాశాల్లో, సిఎస్ఐ పాలెం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న పోతుల నాగరాజుకు 27వ సీరియల్ నెంబర్ ఎదురుగా 1 అంకెను వేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు నాయక్, ఎరుకలి రాజు, రాజేష్, మధు సూదన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


శ్రీశైలం ప్రాజెక్టు : ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వైసిపికి ఓటు అడిగే అర్హత లేదు : వ్యకాస

ఉద్యోగులు, ఉపాధ్యాయులను మోసం చేసిన వైసీపీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఫకీర్ సాహెబ్, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు పుల్లన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణకొట్కూరు, వడ్డెమాను, కోనేటిమపల్లె, గ్రామాలలో ఉన్న స్కూల్స్, సచివాలయాలు, ప్రైవేట్ స్కూళ్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలు శాసనమండలిలో చర్చకు రావాలంటే పిడిఎఫ్ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. **కొత్తపల్లి:** ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు చేస్తున్న పోరాటాలకు అండగా నిలుస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్ యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని కొత్తపల్లిలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. **పాములపాడు :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని రైతు సంఘం జిల్లా నాయకులు బి రామేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏసేపు, ఎస్సార్ రమణ, రైతు సంఘం నాయకులు బాల యేసు ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పట్ల, ఉద్యోగ ,నిరుద్యోగ సమస్యల పట్ల అవగాహన కలిగి నిరంతరం సమస్యల పట్ల పనిచేస్తున్న పోతుల నాగరాజును తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఆలోచించి నిర్ణయం తీసుకోండి : ఆవాజ్

నంద్యాల కలెక్టరేట్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి మస్తాన్ వలి సూచించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, సమస్యల పరిష్కారానికి పోరాడే పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు.


పాములపాడు : కరపత్రాలను అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు